విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

బుధవారం 4, సెప్టెంబర్ 2024 | 8 పేజీలు

కడప ఉక్కు ఫ్యాక్టరీ సాధన సదస్సుకు షర్మిలకు ఆహ్వానం

విశాలాంధ్ర-కడప రూరల్ : త్వరలో కడపలో జరగబోవు కడప ఉక్కు ఫ్యాక్టరీ సాధన సదస్సుకు రావాలని మంగళవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏ పి సి సి వైయస్ షర్మిల ను సిపిఐ ప్రతినిధి బృందం కలిసి ఆహ్వానించింది. ఈ సందర్భం గా పార్టీ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర మాట్లాడుతూ నిత్యకరువులతో తల్లడిల్లుతున్న రాయలసీమ కేంద్ర బిందువు కడప జిల్లాలో 20వేల కోట్ల అంచనా వ్యయంతో, 10లక్షల టన్నులు సామర్థ్యంతో ప్రత్యక్షంగా 25 వేలు, పరోక్షంగా 1లక్ష మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలన్న సంకల్పంతో దివంగత ముఖ్యమంత్రి డా. వై. యస్. రాజశేఖర్ రెడ్డి 2007 జూన్ 10వ తేదిన జమ్మల మడుగు మండలం, వేమ గుంటపల్లి, తుముగుంటపల్లి, బొమ్మేపల్లి, -2లో

లైంగిక వేధింపులకు పాల్పడితే

కఠిన చర్యలు

మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

విశాలాంధ్ర-రామాపురం: ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులపైన లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర రవాణా క్రీడా శాఖలా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. మండలంలోని నీలకంఠరావుపేట లో తెలుగుదేశం పార్టీ కార్యకర్త అసిపుల్ల భౌతి గాయాన్ని మంగళవారం సందర్శించి పరామర్శించారు. అనంతరం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు నందు ఆయన విలేకరులతో మాట్లాడుతూ. విద్యార్థులకూ ఎటువంటి సమస్యలు ఉన్న ధైర్యంగా ముందుకు వచ్చి అధికారులకు, ప్రజా ప్రతినిధులకు తెలియజేయాలనీ పేర్కొన్నారు. నీలకంఠ రావు పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. లక్కిరెడ్డిపల్లి బాలయోగి గురుకుల బాలికల పాఠశాలలో చదువుతున్న విద్యార్థినిపై సోమవారం లైంగిక వేధింపులకు -2లో

భూసమస్యల పరిష్కారానికి..

రెవెన్యూ సదస్సులు చక్కటి అవకాశం

కలెక్టర్ శివశంకర్ లోతేటి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రెవెన్యూ సదస్సుల నిర్వహణ ద్వారా.. గ్రామాల్లో దీర్ఘ కాలికంగా అపరిష్కృతంగా ఉన్న భూసమస్యల పరిష్కారానికి.. ఒక చక్కటి అవకాశమని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో.. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో అమలు చేస్తున్న రెవెన్యూ సదస్సుల ప్రణాళిక, కార్యాచరణపై జేసీ అదితి సింగ్, డిఆర్వో గంగాధర్ గౌడ్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి సమా వేశం నిర్వహించారు. ఈ సమావేశానికి గౌరవ అతిథులుగా ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి హాజరయ్యారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి మాట్లాడుతూ... గ్రామాల్లో భూసమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో త్వరలో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల నిర్వహణకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఆ మేరకు జిల్లాలో ప్రణాళిక ప్రకారం నిర్ణయించిన తేదీల్లో, నిర్దేశించిన గ్రామంలో ఉదయం 9 గంటల నుండి నిర్దేశించిన ప్రదేశంలో రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతుం దన్నారు. గ్రామ రెవెన్యూ సిబ్బంది ద్వారా రెవెన్యూ సదస్సులపై ముందుగా గ్రామాలలో కరపత్రాల పంపిణీ చేస్తూ.. టాంటాం వేయించడం ద్వారా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. రెవెన్యూ సదస్సు నిర్వహణ అధికార బృందంలో మండల రెవెన్యూ అధికారి, రెవెన్యూ ఇన్స్పెక్టర్, విలేజ్ రెవెన్యూ ఆఫీసర్, మండల సర్వేయర్, దేవాదాయ శాఖ, వక్ఫ్ బోర్డు, రిజిస్ట్రేషన్ శాఖ, అటవీ శాఖ, పోలీసు అధికారులు, బ్యాంకర్లు మరియు వ్యవసాయ శాఖ ప్రతినిధులు ఈ రెవెన్యూ సదస్సులకు హాజరై అధికారుల దృష్టికి తీసుకురా నున్నారన్నారు. గ్రామానికి సంబంధించిన రెవెన్యూ రికార్డులన్నింటినీ పట్టాదా రుల సమాచారం నిమిత్తం గ్రామ రెవెన్యూ అధికారి వద్ద గ్రామములో రెండు రోజులు ముందుగా అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు.రెవెన్యూ సదస్సుకు హాజరయ్యే మండల సర్వేయర్ సంబంధిత విలేజ్ మ్యాపును, ఖచ్చితంగా తీసుకుని రావాల్సి ఉంటుందన్నారు. అవసరమైన చోట గతంలో రీసర్వే జరిపి పాతిన రాళ్లపై కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ రెవెన్యూ సదస్సులలో ఆర్డీవో స్థాయి నుండి గ్రామ స్థాయిలో రెవెన్యూ అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఫారెస్ట్, ఎండోమెంట్, పోలీసు అధికారులతో పాటు.. రిజిస్ట్రేషన్ అధికారులు, బ్యాంకర్లు, సహకార బ్యాంకు అధ్యక్షులు, అనుబంధ శాఖల అధికారులు తప్పక హాజరై సమస్యలపై స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా వ్యాప్తంగా -5లో

మా పిల్లలకు భద్రత లేదు

గురుకుల పాఠశాల బాలికలను స్వగ్రామాలకు తీసుకెళ్తున్న తల్లిదండ్రులు

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : లక్కిరెడ్డిపల్లె అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో సోమవారం జరిగిన సంఘటన గురుకుల పాఠశాలలో ఉన్న విద్యార్థులు బయభ్రాంతులకు గురైయారు. ఐదవ తరగతి విద్యార్థిని పై జరిగిన లైంగిక వేధింపులు వసతి గృహంలో ఉన్న విద్యార్థులు జీర్ణించుకోలేక హాస్టల్లో ఉండలేమనితమ తల్లిదండ్రులకు తెలిపారు. దీంతో విద్యార్థినుల తల్లిదండ్రులు తమ పిల్లలను ఇలాంటి పాఠశాలలో ఉండనీయమని మంగళవారం 470 మంది పిల్లలకు గాను దాదాపుగా 400 మంది పిల్లలను తమ తల్లిదండ్రులు ఇళ్లకు తీసుకెళ్లారు. దీంతో పాఠశాలలో తక్కువ సంఖ్యలో పిల్లలు ఉండడం గమనార్హం. జరిగిన సంఘటన గురించి విద్యార్థులను ఓదార్చేవారు ఎవరు లేకపోవడంతో విద్యార్థినిలు ఒక్కొరొక్కరే తమ సొంత ఊర్లకు అన్ని సర్దుకొని ఇళ్లకు వెళ్లిపోయారు. ఈ విషయంపై విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడగా ఇలాంటి క్రూరమైన ప్రిన్సిపల్ ఉన్న పాఠశాలలో మా పిల్లలను ఉండనీయమని పిల్లల తల్లిదండ్రులు వాపోయారు. అందరు పల్లెటూర్ల నుంచి చదువుకోవటానికి వచ్చిన పిల్లలను ఇలా మానసికంగా, లైంగికంగా వేదించడం, మంచిది కాదన్నారు. ఇలాంటి ప్రిన్సిపాల్ ను , -5లో

ఒంటిమిట్ట చెరువుకి జలకళ

రామయ్య చెంతకు గంగమ్మ పరవళ్ళు

నీటిని విడుదల చేసిన టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు

చమర్తి జగన్ మోహన్ రాజు

వార్త-5లో

ఆదిత్య క్యాంపస్ డ్రైవ్‌లో 10 మంది విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర–మదనపల్లె: స్థానిక పుంగనూరు రోడ్డు నందు గల ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం "బీటెక్" నాలుగో సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు టాప్ అకాడమీ, బెంగుళూరు నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్ 10" విద్యార్థులు ఎంపికైన ట్లు కళాశాల డైరెక్టర్. డాక్టర్. ఎస్. రామలింగారెడ్డి తెలిపారు. వీరికి సంవత్సరానికి కనిష్ఠంగా "3" నుంచి "4" లక్షల వరకు ప్యాకేజీ ఇవ్వడం జరిగిందని, వీరు భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్. డాక్టర్. కె. సతీష్ బాబు విద్యార్థులను అభినందించారు.. ఈ కార్యక్రమంలో ప్లేస్మెంట్ ఆఫీసర్ మనోజ్ కుమార్, మరియు వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆర్డీఓ కార్యాలయం ఎదుట సీపీఐ నిరసన

విశాలాంధ్ర – జమ్మలమడుగు : 100 రోజుల్లో అధిక ధరలు తగ్గిస్తామని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మాటలు నీటి మూటలేనా అని జమ్మలమడుగు సిపిఐ కార్యదర్శి ప్రసాద్ మంగళవారం దేశవ్యాప్త ఆందోళనలో భాగంగా జమ్మలమడుగు పట్టణం లోని ఆర్డీఓ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయంలోని ఏవో తిరపతయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు రోజుకు నిత్యావసర వస్తువుల ధరలు చుక్కలనంటుతున్నాయి అన్నారు. బియ్యం, పప్పులు, చింతపండు వంటి నిత్యావసర వస్తువులతో పాటు కూరగాయల ధరలు కూడా ఆకాశాన్ని తాకుతున్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. జన జీవనాన్ని అస్తవ్యస్తం చేస్తున్న అధిక ధరలను అరికట్టి, పెరిగిన ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు లక్ష్మీనారాయణ, సుమన్, రాంప్రసాద్, నారాయణ, చంద్ర, రంగ పాల్గొన్నారు.

వరద బాధితుల ఆకలి తీరుస్తున్న మేహెల్ప్స్ యూ ఫౌండేషన్

విశాలాంధ్ర – జమ్మలమడుగు : విజయవాడలో కృష్ణమ్మ ఉగ్ర రూపం దాల్చడం వలన వేలాది మంది ప్రజలు ఆహారం, ఆశ్రయం, నిత్యావసరాలకు నోచుకోలేని స్థితిలో ఉన్నారని, ఈ క్లిష్ట పరిస్థితుల్లో మే ఐ హెల్ప్స్ యూ ఫౌండేషన్ విజయవాడ శాఖ ఆహార దాన కార్యక్రమాన్ని చేపట్టి, బాధితులకు అండగా నిలిచిందనీ జమ్మల మడుగు మై ఐ హెల్ప్స్ యు ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణరావు పేర్కొన్నారు. కౌశిక్ పోలిశెట్టి, హరికేశ్ కొసూరి, సూర్య పులి, యోగే శ్ రాజు తదితర స్వచ్ఛంద సేవకులు ఆహారం మరియు నిత్యావస రాలను పంపిణీ చేయడంలో కీలక పాత్ర వహించారు. రాజ్ పవన్, నిత్య అంబాటి, నాగ వంశి వంటి కమిటీ సభ్యులు కూడా సహాయ కార్యక్రమాలు సమర్థ వంతంగా నిర్వహించారు. ఈ సేవలు కొనసా గించేందుకు మరింత సహకారం అందించడానికి ప్రజలు ముందుకు రావాలని ఫౌండేషన్ విజ్ఞప్తి చేస్తోంది. విరాళాలు అందిం చ దలచిన వారు 9581771115 నంబరుకు సంప్రదించవచ్చు అని తెలిపారు.

గండిక్షేత్రంలో ధూమపానం నిషేదం

విశాలాంధ్ర–వేంపల్లి: చక్రాయపేట మండలం గండిక్షేత్రంలో ధూమపానం నిషేదించినట్లు ఆలయ ఈవో వెంకటసుబ్బయ్య తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా బీడీలు,సిగరెట్లు, గుట్కాలు విక్రయిస్తున్న దుకాణాలపై మంగళవారం దాడులు నిర్వహించారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆలయ ప్రాంగణంలో బీడీలు,సిగరెట్లు, గుట్కాలు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. సెప్టెంబర్ 1వ తేదీ నుంచి బీడీలు,సిగరెట్లు గుట్కాలు విక్రయించడాన్ని నిషేధిస్తూ ఇప్పటికే దుకాణదారులకు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు.

రక్తహీనత బారిన పడకుండా పోషకాహారం తీసుకోవాలి

విశాలాంధ్ర–వేంపల్లి: మహిళలు, బాలింత, గర్భిణీ స్త్రీలు, పిల్లలు రక్తహీనత బారిన పడకుండా మంచి పౌష్టికాహారం తీసుకోవాలని వేంపల్లె ఐసిడిఎస్ ప్రాజెక్ట్ వేంపల్లి–2 సెక్టార్ సూపర్వైజర్ పిలుపునిచ్చారు. మంగళవారం ముత్తుకూరు అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహార మాసోత్సవాలను ఆమె ప్రారంభించారు. అలాగే పౌష్టికాహారం పట్ల అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు ఈనెల 1 నుంచి 30వ తేదీ వరకు ప్రతి గ్రామంలో సమతుల్యత ఆహారం పట్ల అవగాహన కల్పిస్తూ పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఐరన్ సాంద్రత ఎక్కువగా ఉన్న కూరగాయలు, ఆకు కూరలు, జొన్నలు, గుడ్లు, మాంసాహార పదార్థాలు, బెల్లం, ఖర్జూరం వంటి వాటిని మనం తీసుకునే ఆహారంలో ఉండేలా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగిఉండాలన్నారు. గర్భిణీ స్త్రీలు రక్తహీనత లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవా లని సూచించారు. ఆకు కూరలతో పాటు ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలు తప్పనిసరిగా తీసుకోవాల న్నారు. కౌమర దశ నుండే ఆడపిల్లలకు రక్తహీనత రాకుండా ఉండేందుకు ఆయా పాఠశాలల్లో, అంగన్వాడీ కేంద్రాల్లో ఐరన్, ఫోలిక్ యాసిడ్ సిరప్ లను ప్రభుత్వం అందిస్తుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగరత్న, మహిళా పోలీసు నిరోష, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన భాగవత పఠనం

విశాలాంధ్ర–పులివెందుల: సింహాద్రిపురం మండలం పైడిపాలెం రిజర్వాయర్ సమీపంలో లావణూరు – చవ్వారి పల్లి మార్గంలో ఉన్న శివ సాయి అనాథ ఆశ్రమంలో వారం రోజుల పాటు నిర్వహించిన భాగవత పఠనం మంగళ వారం విజయవంతంగా ముగిసింది. శివ సాయిఅనాథ ఆశ్రమం ట్రస్టు ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కడప అనంతపురం ఉభయ జిల్లాల భాగవత భక్త సమాజం పర్యవేక్షణలో కొనసాగింది. వివిధ గ్రామాల భాగవత పండితులు పఠనం గావించారు. మంగళవారం రోజు శ్రీ కృష్ణుడికి పంచామృత అభిషేకం పూజలు నిర్వ హించారు. ఆశ్రమం చుట్టు కలశ ప్రదర్శన చేశారు. అనంతరం భాగ వత పండితులు సన్మానం చేశారు. చవ్వారిపల్లికి చెందిన దివం గత అంగడి సాంబ శివారెడ్డి కుటుంబీకులు ఉదయం అల్పాహారం మధ్యాహ్నం అన్నదానం ఏర్పాటు చేశారు. ఆశ్రమం నిర్వాహకులు తదితరులు భాగవత యజ్ఞం విజయవంతం పట్ల ప్రవచనం కర్తలు ఆనందం వ్యక్తం చేశారు కార్యక్రమంలో ఆశ్రమం ట్రస్టు నిర్వాకులు శ్రీలత భాగవతం సమాజం అధ్యక్షులు గురిజాల నారాయణరెడ్డి కర్ణపాపయ్యపల్లి కంచిరెడ్డి, దత్త రాజమునీంద్ర స్వామి పాల్గొన్నారు

మలేరియాపై అవగాహన

విశాలాంధ్ర–పులివెందుల: పులివెందుల అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నగరిగుట్ట మంగళ వారం వైద్యాధికారి డాక్టర్: స్నేహ ప్రత్యూష, డాక్టర్ శాంతి కుమార్ ఆధ్వర్యంలో ఆరోగ్య కార్యకర్తలకు మలేరియా రక్త పూతలు తీయు విధానం గురించి, వెక్టర్ కంట్రోల్, మరియు డ్రైడే – డ్రైడే గురించి ఆరోగ్య కార్యకర్తలకు అవగాహన కల్పించారు. డాక్టర్ స్నేహ ప్రత్యూష్య మాట్లాడుతూ ఆరోగ్య కార్యకర్తలు ప్రతి గ్రామాన్ని సందర్శించి జ్వరం ఉన్న వారికి రక్త పుతలు సేకరించి వారానికి మూడు సార్లు ల్యాబ్ కు అందజేయాలన్నారు. ఎవ్వరికైనా మలే రియా నిర్ధారణ అయితే వెంటనే చికిత్స అందిం చి మలేరియా వచ్చిన వ్యక్తి గ్రామములో ఫీవర్ సర్వే, లార్వా సర్వే చేపట్టాలన్నారు. దోమలు నివారణ కోసం సైఫోనోత్రిన్ పిచికారీ చేసి, గ్రామములోని ప్రజలందరికీ రక్తపరీక్షలు చేయ డం జరుగుతుంన్నారు. కార్యక్రమములో మలేరి యా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య. సుబ్బారెడ్డి. సంపత్, సురేష్ పాల్గొన్నారు.

లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు

(మొదటి పేజీ తరువాయి) ప్రిన్సిపాల్ సస్పెండ్ చేశామని ఆమె భర్తపై కేసు నమోదు చేసినట్లు ఆయన అన్నారు. వెంటనే విద్యార్థినిలకు ఎటువంటి సమస్యలున్న వాటిని ఎదుర్కొనేందుకు ధైర్యంగా ముందుకు రావాలన్నారు. .రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యాభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని పాఠశాలల్లో ఎటువంటి సమస్యలు ఉన్న వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. ఇకనుంచి అన్నమయ్య జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను వసతి గృహాలను ఆకస్మిక తనిఖీలు చేపట్టడం జరుగుతుందన్నారు. మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమం లో. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం రమేష్ రెడ్డి. టిడిపి నాయకులు బాలిశెట్టి చంద్రమౌళి ఎస్ కృష్ణయ్య చిట్టి రెడ్డయ్య. ధనుంజయ. సుధాకర్. అంజన రెడ్డి. బాలకృష్ణ. వాసు. వెంకట్రాం రెడ్డి. హజాం. ఎస్ మహబూబ్ బాషా. నజీర్ అహ్మద్. భాష వల్లి. పార్టీ పాల్గొన్నారు.

ఆసిఫ్ కుటుంబాన్ని అన్ని విధాలు ఆదుకుంటాం – మంత్రి: మండలంలోని నీలకంఠరావుపేట చెందిన తెలుగుదేశం యువ నాయకుడు అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన భౌతిక గాయాన్ని మంగళవారం రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి భౌతికయానికి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో ఆసిఫ్ చురుకుగా పనిచేసేవాడని మృతి చెందడం బాధాకరమని వారి కుటుంబాన్ని ప్రభుత్వం పార్టీ తనవంతుగా పూర్తి సహకార సహాయం సభ్యత్వం లేకున్నా అందిస్తామన్నారు ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ మహబూబ్ బాషా. మాజీ మార్కెట్ చైర్మన్ రమేష్ రెడ్డి. అంజన్ రెడ్డి. చంద్రమౌళి.నియాజ్. హయబ్ ఖాన్. పెంచల్ రెడ్డి. కృష్ణయ్య భాషావలి అజాం. నజీర్ ఆ గ్రామ ప్రజలు నాయకులు పాల్గొన్నారు.

రిమ్స్‌లో ఏసీఎల్ఎస్ కార్యక్రమం

విశాలాంధ్ర –కడప : కడప నగర శివారు లోని రిమ్స్ అవరణములోని ప్రభుత్వ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హాస్పిటల్ లో ఏసీఎల్ ఎస్ (అడ్వాన్స్‌డ్ కార్డియాక్ లైఫ్ సపోర్ట్) కార్యక్రమాన్ని ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్‌లోని అనస్థీషియాలజీ విభాగం నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యతిధులుగా వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. సురేఖ, సూపరింటెండెంట్ డాక్టర్ రమాదేవి ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి క్రింది ప్రముఖులు హాజరయ్యారు.సూపర్ స్పెషాలిటీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సురేశ్వర్ రెడ్డి, డాక్టర్ విజయ్ బాస్కర్ రెడ్డి, మెంటల్ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్. వెంకట్రాముడు డాక్టర్ సునీల్ చిరువెళ్ల. కార్యక్రమం 2 రోజుల పాటు షెడ్యూల్ చేయబడింది.39 పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు పాల్గొంటారు. క్లిష్టమైన స్థితిలో ఉన్న రోగులకు ప్రాణాలను కాపాడే అధునాతన కార్డియాక్ లైఫ్ సపోర్ట్ స్కిల్స్ నేర్పించారు.

... షర్మిలకు ఆహ్వానం

(మొదటి పేజీ తరువాయి) అంబవరం, చిటిమిటిచింతల వద్ద ఓబుళాపురం మైనింగ్ కంపెనీ (ఓయంసి) అధినేత గాలి జనార్ధన్ రెడ్డి అధ్వర్యంలో బ్రహ్మణి ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికి శంఖుస్థాన చేశారు. 2014 మే 7న జరిగిన సాధారణ ఎన్నికల్లో నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావడం, అత్యధిక పార్లమెంట్ స్థానాలు రావడం కేంద్రంలో మోదీ అధికారంలోకి రావడం జరిగిం ది. రాష్ట్ర విభజన చట్టంలో పొందు పరిచన ఉక్కుఫ్యాక్టరీపై మోదీపై వత్తిడి చేయడంలో విఫలమై 2018 డిసెంబర్ 27న మైలవరం మండలం, కంబాల దిన్నెలో 18000 కోట్ల అంచనా వ్యయంతో 30 లక్షల టన్నుల సామర్థ్యంతో రాయలసీమ స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి శంఖుస్థాపన చేసి 3000 ఎకరాల భూమిని కేటాయించి నప్పటికీ నిర్మాణం చేపట్టలేక పోయారు, 2019లో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి రెండు పర్యాయాల శంకుస్థాపన చేసినప్పటికీ ఆచరణలో ఉక్కు ఫ్యాక్టరీ సాధించడంలో, నిర్మించడంలో వరంగల్ విఫలమయ్యార న్నారు. కడప జిల్లా చిరకాల కాంక్ష కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం కోసం త్వరలో జరగబోయే సదస్సుకు సిపిఐ సిపిఎం కాంగ్రెస్ రాష్ట్ర నాయకులను ఆహ్వానిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్ వెంకట శివ కెసి బాదుల్లా వి గంగా సురేష్ మునయ్య పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, AULA NARAYANA (Old Name), S/o AVULA PEDDA YELLAIAH, Resident of D.No: 7-7231, Vidyanagar, Badwel (Po & Mandal), YSR Kadapa Dist, A.P. Here by declare that I have changed my name as AVULA NARAYANA (NewName) S/o. AVULA PEDDA YELLAIAH

మిట్స్‌లో రేడియో జాకీపై శిక్షణ కార్యక్రమం

విశాలాంధ్ర- మదనపల్లె: మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ నందు మిట్స్ కమ్యూనిటీ రేడియో 908 వారు రేడియో జాకీ పై శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని తిరుపతి రెడ్ ఎఫ్ ఎం వారి సహకారంతో కళాశాల ప్రాంగణం లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తిరుపతి & నెల్లూరు రెడ్ ఎఫ్ ఎం రీజినల్ హెడ్ శ్రీధర్ పాల్గొన్నారు. కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ రేడియో జాకీయింగ్ ఇటీవలి కాలంలో అత్యంత ప్రజాదరణ పొందిన కెరీర్ ఎంపికలలో ఒకటిగా నిలిచింది అని, ప్రముఖ రేడియో జాకీలు సమాజంలో సెలబ్రిటీ హోదాను అనుభవిస్తున్నారనడములో అతిశయోక్తి లేదన్నారు. ఒక్క రేడియో జాకీ ల వల్లే ఒక ప్రాంతం యొక్క ప్రజాదరణను అంచనా వేయవచ్చు. ప్రస్తుత కాలంలో రేడియో జాకీ కెరీర్ యువతకు ఉత్తేజకరమైన కెరీర్ ఎంపికగా మారింది. రేడియో జాకీ యొక్క వృత్తి అన్ని వర్గాల ప్రజలను ఆకర్షిస్తుంది అని, ఈ రంగంలో ఎదుగుదల మరియు విజయం సాధించాలంటే ప్రతిభతో పాటు పట్టుదల చాలా అవసరమన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ మాట్లాడుతూ విద్యార్థులు ఎంతో మంది ఈ శిక్షణ కార్యక్రమం లో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఇంటర్నేషన్ రిలేషన్స్ సీనియర్ మేనేజర్ యూ విజయ లక్ష్మి, ప్రోగ్రాం మేనేజర్ నరసింహాచారి, డాక్టర్ సతీష్, కో-ఆర్డినేటర్ డాక్టర్ అరవిందరాజ్, డాక్టర్ బి. రాజేష్ కుమార్, పవన్ మరియు తిరుపతి, నెల్లూరు రెడ్‌ఎఫ్‌ఎం సిబ్బంది, అధ్యాపకులు పాల్గొన్నున్నారు.

ఎల్ఐసి ప్రీమియం లపై జిఎస్టి రద్దు చేసేదాకా ఉద్యమిస్తాం

విశాలాంధ్ర - జమ్మలమడుగు : జమ్మలమడుగు పట్టణంలోని జీవిత బీమా సంస్థ (ఎల్ఐసి) కార్యాలయం నందు మంగళ వారం ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ జమ్మలమడుగు బ్రాంచ్ యూనిట్ సర్వసభ్యసమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కడప డివిజన్ అధ్యక్షులు అవధానం శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఎస్. అక్బర్ బాషా హాజరయ్యారు. ఈ సందర్భంగా అవధానం శ్రీనివాస్ మాట్లాడుతూ ఇటీవల తమ ప్రచార ఉద్యమం వల్ల కేంద్ర ప్రభుత్వం ఎల్ఐసి ప్రీమియంల పైన, హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియంల పైన జిఎస్టి రద్దు పై వచ్చే జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో సమీక్షిస్తామని ప్రకటించారన్నారు. జీఎస్టీ రద్దు జరిగేదాకా తాము విశ్రమించమన్నారు. అనంతరం ఉపాధ్యక్షుడు అక్బర్ బాషా మాట్లా డుతూ సెప్టెంబర్ 14, 15 తేదీలలో కడపలో డివిజనల్ మహాసభ జరుగుతోందని, ఇందులో బీమా రంగ సమస్యల పై భవిష్యత్ కార్యాచరణ నిర్ణయిస్తామని తెలిపారు. కార్యక్రమం అనంతరం జమ్మలమడుగు బ్రాంచ్ యూనిట్ కు నూతన కార్య వర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ మేరకు అధ్యక్షుడుగా ఎ.బాలరాజు, ఉపాధ్యక్షుడు డి. నరసింహం, కార్యదర్శి డి.వి. సుధాకర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి ఎం.సతీష్, కోశాధికారి బి.శ్రీహరి నాయక్, కార్యవర్గ సభ్యుడు కె.శ్రీధర్, డి.వి. సుబ్బయ్య, కే.సుబ్బరాయుడు, కే.నాగ రాజు, ఎస్ ఎం.భాష, వి.జనార్దనయ్య, బి.ప్రభావతమ్మలను ఎన్నుకున్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని అన్ని ప్రాంతాలలో పని చేస్తున్న శానిటరీ సిబ్బంది పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచేందుకు తగు చర్యలు తీసుకోవాలని అదనపు కమిషనర్ రాకేష్ చంద్రం అన్నారు. మంగళవారం. కమిషనర్ వై ఓ నందన్ ఆదేశాల మేరకు మార్నింగ్ విసిట్ లో రవీంద్ర నగర్ ప్రాంతాన్ని సందర్శించానని అన్నారు. ఆ ప్రాంతంలో వివిధ అంశాలను సమీక్షించారు. కార్మికుల హాజరు పట్టికలను పరిగణ లోకి తీసుకుని, వారివద్దకు కేటాయించిన ప్రాంతాలను శుభ్రంగా ఉంచాలని సూచించారు. నగరంలోని చెత్త పాయింట్లను ఎప్పటికప్పు డు శుభ్రంగా ఉంచేలా మున్సిపల్ హెల్త్ ఆఫీసరకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ రాకేష్ చంద్రం గారు సానిటరీ ఇన్స్పెక్టర్లు, నగరపాలక సిబ్బంది పాల్గొన్నారు.

పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలి

సర్వజన బోధనాస్పత్రి నందు ధర్నా చేసిన కాంట్రాక్టు కార్మికులు

విశాలాంధ్ర- మదనపల్లి : పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలంటూ మదనపల్లె సర్వజన బోధన సుపత్రిలో పనిచేస్తున్న జీడీఏ లు ఆఫీస్ అసిస్టెంట్లు, ఓటీ అసిస్టెంట్ లు ధర్నా చేశారు. గత 18 ఏళ్లుగా తాము ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహి స్తున్నామని 13వేల వేతనంతో పనిచేస్తూ కుటుంబాలను పోషించుకుంటున్నామని తెలిపారు. 26 మంది పని చేస్తుండగా కొంతమందికి 13 నెలలుగా జీతాలు లేవని, మరి కొంతమందికి ఎనిమిది నెలలుగా జీతాలు అందక పోవడంతో మా పరిస్థితి దుర్భరంగా మారిందన్నారు. ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్, స్థానిక ఎమ్మెల్యే, డిసిహెచ్ఎస్, సబ్ కలెక్టర్ లకు పలుమార్లు విన్నవించినా తమకు జీతాలు ఇవ్వకపోగా పైపెచ్చు ఉన్నత స్థాయి అధికారులు తమను అవహేళనగా మాట్లాడడంతో పాటు పని భారాన్ని పెంచుతూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. తమ బాధను అర్థం చేసుకొని వెంటనే జీతాలు చెల్లించాలని కోరారు. పిల్లలకు ఫీజులు కట్టలేక, స్కూలుకు పంపలేక, డ్యూటీలు అయిపోయిన తర్వాత టిఫిన్ సెంటర్లలో పనిచేసుకొని కుటుంబాన్ని నెట్టుకు రావాల్సిన పరిస్థితి కార్మికులకు తలెత్తిందని తెలిపారు. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి జీతాలు లేక అల్లాడుతున్న జీడిఏ, ఆఫీస్ అసిస్టెంట్, ఓటీ అసిస్టెంట్లకు వెంటనే జీతాలు చెల్లించి ఆదు కోవాలని కోరారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేసి ధర్నా కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వ అధికారులను హెచ్చరించారు. అనంతరం ఇన్చార్జ్ సూపరింటెండెంట్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు కార్మికులు అమరావతి, పెద్దయ్య, ఉమా, లోకేష్, అహ్మద్, తులసి, ప్రభావతి, మృదుల, ప్రభావతి, పాల్గొన్నారు.

కూరగాయల బుట్టతో సీపీఐ వినూత్న నిరసన

విశాలాంధ్ర- పోరుమామిళ్ల రూరల్ : ధరలను అదుపు చేయలేని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తీరు నిరసిస్తూ, సిపిఐ జాతీయ సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా మంగళవారం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పోరుమామిళ్ల ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో నెత్తిపై కూరగాయల బుట్ట తో మోకాళ్లపై అర్ధనగ్న వినూతన నిరసన చేసి మోదీ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంలో విఫలమయ్యిందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, మండల కార్యదర్శి రవిలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై మండిపడ్డారు. ఈ ధర్నాకు సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి కేశవ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ మాట్లాడుతూ..... రోజు రోజుకు నిత్యావసర వస్తువుల ధరలు పెరిగే ధరలకు హద్దే లేదు, పాలక ప్రభుత్వాలకు సిగ్గే లేదన్న రీతిలో రేట్లు విపరీతంగా నిత్యవ సర వస్తువులు కూరగాయలు, గ్యాస్, డీజిల్ ,పెట్రోల్, పెరుగు తున్న పాలక ప్రభుత్వా లు పట్టించుకోకపోవడం చాలా బాధాకరమ న్నారు. 2014 నాటి నుండి ఇప్పటివరకు అన్ని వస్తువుల ధరలు దాదాపు 200 శాతానిక పైగా పెరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో కార్య వర్గ సభ్యులు జాకోబ్, పివి రమణ, ఫిరోజ్, చెన్నయ్య, కలిసిపాడు మండల కార్యదర్శి సునీల్, ఏఐటియుసి మండల కార్యదర్శ సఫా, ఆటో యూనియన్ నాయకులు అబ్దుల్, చంద్ర, సుబ్బు, అన్వర్, నరసింహులు, వంశీ, నాయబ్, మహిళా నాయకులు జ్యోతి, విశ్వాసమా, షాహిదా, బాలమ్మ, అధిక సంఖ్యలో నాయకులు ,కార్మికులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామి గుడిలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర- సంబేపల్లి : మంగళవారం రోజు సంబేపల్లి మండలం మోటకట్ల గ్రామం ప్రకాష్ నగర్ కాలనీలో వెలసిన శ్రీ ఆంజనేయ స్వామి గుడిలో శ్రావణమాసం చివరి రోజు సందర్భంగా ప్రకాష్ నగర్ కాలనీ వాసులు మరియు గ్రామ ప్రజలు స్వామి వారికి విశేష పూజలు చేసి ఆలయంలో భక్తులకు గొప్ప అన్నదాన కార్యక్రమము నిర్వహించారు అలాగే ఆలయ కమిటీ సభ్యులచే గొప్ప హరికథ కార్యక్రమం మరియు భజనలు నిర్వహించినారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేశారు.

కుంట ఆక్రమణ పై పిర్యాదు

విశాలాంధ్ర - వీరబల్లి : నిన్నటి దినం కలెక్ట రేట్ గ్రీవెన్స్‌లో వీరబల్లి మండలం లో హరిహరాదుల దేవస్థానం ఎదురుగా ఉన్నటువంటి మల్లయ్య కుంట ఆక్రమణ అంటూ కలెక్టర్ కు పిర్యాదు అందింది కలెక్టర్ ఆదేశాలతో ఈ దినం స్థానిక తహసీల్దార్ శ్రీవాణి ఆదేశాలతొ సర్వే చేసి మల్లయ్య కుంట 3 ఎకరాల 60 సెంట్లు కుంట కు హద్దు రాళ్లు నాటడం జరిగినది ఎవ్వరు ఆక్రమణకు పాల్పడలేదు కుంటలో దుర్వాసన విపరీతంగా ఉన్నది మండలం లోని చికెన్ షాపుల యజమానులు చికెన్ వ్యర్ధలను మల్లయ్య కుంటలో వేస్తున్నారు అంగడ్ల యజమానులు సైతం వ్వేస్టేజిని తీసుకోని వచ్చి మల్లయ్య కుంటలో వేస్తున్నారు. ఇట్టి యజమానులను పిలుపించి మాట్లాడతాం వ్యర్థాలను కుంటలో వేయకుండా చర్యలు తీసుకుంటామని ఇటిపిఆర్డి రామ చంద్రారెడ్డి పంచాయతీ సెక్రటరీ వరప్రసాద్ రావ్ తెలిపారు.

పాఠశాలల ఆయాలు, వాచ్‌మెన్‌ల జీతాలు విడుదల

విశాలాంధ్ర-రాయచోటి : రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల్లో పని చేస్తున్న ఆయాలు, వాచ్‌మెన్‌లకు పెండింగ్ లో ఉన్న అన్ని నెలల జీతాలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. పెండింగ్ జీతాల విషయం మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన వెంటనే స్పందించి 64.38 కోట్ల రూపాయలు, అలాగే టాయిలెట్ల నిర్వహణ మెటీరియల్ బకాయిలు 25.52 కోట్ల రూపాయలు విడుదల చేశారు. దీంతో పెండింగ్ జీతాలు విడుదల కావడం పట్ల ఆయాలు వాచ్మెన్లు హర్షం వ్యక్తం చేశారు.

చేపల చెరువు వేలం ప్రకటన

విశాలాంధ్ర - చెన్నూరు : మండలంలోని రాచిన్నాయపల్లి గ్రామంలో ని సర్వే నెంబర్ 197 లో 25 ఎకరాల 84 సెంట్ల విస్తీర్ణం గల చెరువులో చేపల పెంపకం మరియు హక్కుల కొరకు ఈనెల 4 వ తేదీన (బుధవారం) ఉదయం10.30 ని" వేలం వేయడం జరుగుతుందని గ్రామపంచాయతీ కార్యదర్శి గౌరీ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈవోపీఆర్డీ సురేష్ బాబు, గ్రామ సర్పంచ్ నారాయణరెడ్డి, గ్రామ ప్రజల సమక్షంలో వేలం వేయడం జరుగుతుందన్నారు. అధికారులు 37వేల రూపాయలుగా ధర నిర్ణయించడం జరిగిందని, ఎవరైతే హెచ్చు పాటదారుడు ఉంటారో ఆ హెచ్చు పాటదారునికి చెరువు హక్కులను ఇవ్వడం జరుగుతుందన్నారు. అధికారులకు వేలం పాటపై సర్వహక్కులు ఉంటాయని తెలిపారు.

అధైర్యపడొద్దు అండగా ఉంటాం: టిడిపి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలంలోని కొర్లకుంట గ్రామ వాస్తవ్యులు వీటి కుమార్ రెడ్డి సతీమణి లక్ష్మిదేవి ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం నుంచి అదుపు తప్పి కింద పడి మృతి చెందడం బాదాకరం అని తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి సతీమణి వరలక్ష్మి, ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ఆవేదన వ్యక్తంచేశారు.మంగళవారం కొర్లకుంట గ్రామానికి వెళ్లి మృతి దేహంపై పూలమాలవేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా రూపానందరెడ్డి మాట్లాడుతూ వీటి కుమార్ రెడ్డి కుటుంబానికి అండగా ఉంటాం అధైర్యపడవద్దని భుజం తట్టి భరోసా ఇచ్చారు.ఈయన వెంట కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

In the Court of the Junior Civil Judge Court
Kamalapuram
O.S.No.18/2022
Nagalla Mohan Reddy ..Plaintiff
//Vs//
1.Shaik Gandluru Basheer Ahamad
2.Ravaluru Venkata Subbaiah,
3.Syed Mahaboob shareef .. Defendants

ప్రకటన

ఇందుమూలముగా తెలియ పరచమేమనగా వాది అయినటువంటి నాగల్ల మోహన్‌రెడ్డి ప్రతివాదులు అయినటువంటి షేక్ గండ్లూరు బషీర్ అహ్మద్, రావలూరు వెంకటసుబ్బయ్య, సయ్యద్ మహబూబ్ షరీఫ్ టైటిల్ & డిక్లరేషన్ కేసు వేసియున్నారు. డి1 & డి2 ఎక్స్‌పార్టీ అయినున్నారు. డి3 అయినటు వంటి సయ్యద్ మహబూబ్ షరీఫ్, తండ్రి సర్దార్ మొయిద్దీన్ వయస్సు42, ముస్లిం, డోర్‌నెం. 4/254, చౌడమ్మ దేవాలయం దగ్గర, యర్రగుంట్ల మీద పలుమార్లు ఐత్త కట్టియున్నాను. కావున కోర్టు వారు వీరి మీద ప్రకటన ద్వారా నీకు తెలియపరచమేమనగా తేది06.09.2024 ఉదయం10గంటలకు నీవు గాని, నీ తరపున వకీలు తరపున గాని ఎవైనా అభ్యంతరాలు ఉంటే తెలుపుకోవలసినదిగా కోరుచున్నాను. అలా లేనిపక్షంలో నీ పై ఎక్స్‌పార్టీగా కోర్టు వారు తీర్మానించబడును.
వాయిదా తేది 06.09.2024 ఉ॥ 10గం॥లకు
బి. పుష్పరాజు,బి.ఎ., బిఎల్.,
వాది తరపున న్యాయవాది,
కమలాపురం

వైఎస్ఆర్‌కు ఘనంగా నివాళి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : వై.యస్. ఆర్. కాంగ్రెస్ పార్టీ కువైట్ కన్వీనర్ ముమ్మడి బాలిరెడ్డి ఆధ్వర్యములో అపరభగీరధుడు, రైతు బాంధవుడు ,ఆరోగ్యశ్రీ ప్రదాత, పేద, బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి మహా నాయకులు దివంగత ముఖ్యమంత్రి వై.యస్. రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కువైట్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ మహా నాయకులు దివంగత వై.యస్. రాజశేఖర్ రెడ్డి లేని లోటు రాష్ట్ర ప్రజలకు స్పష్టంగా కనిపిస్తుందని సూర్య,చంద్రులు ఈ భూమి ఆకాశం ఉన్నంత వరకు ప్రతి తెలుగు వాడి గుండెల్లో శాశ్వతంగా ఉంటారని వారికి గల్ఫ్ ప్రవాసాంధ్రుల తరపున అశ్రు నివాళులు అర్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గల్ఫ్ కో కన్వీనర్ గోవిందు నాగరాజు, గల్ఫ్ సలహాదారులు నాయని మహేశ్వర్ రెడ్డి, కువైట్ కో కన్వీనర్ రమణ యాదవ్, మైనార్టీ నాయకులు షేక్ రహమతుల్లా, అప్సర్ అలీ, కమిటీ సభ్యులు పోలి గంగిరెడ్డి, మహబూబ్ బాషా, హనుమంత్ రెడ్డి, బొంద కుమార స్వామి, ఈడా రాజు, బందేలా రమేష్, బాషా, రిజ్వాన్, అమర్ పాల్గొన్నారు.

మత సామరస్యంతో వినాయక చవితి: సీఐ

విశాలాంధ్ర -మైలవరం : సామరస్యం తో వినాయక చవితి పండుగ జరుపుకోవాలని మైలవరం పోలీస్ స్టేషన్ ఇంచార్జి సబ్ ఇన్స్పెక్టర్ లక్ష్మినారాయణ తెలిపారు. మంగళ వారం సాయంత్రం మండల కేంద్రమైన మైలవరం లోని పోలీస్ స్టేషన్ ఆవరణంలో అన్ని మతాల వారికి సంబందించినమత పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యస్ ఐ మాట్లాడుతు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వినాయక చవితి పండుగ సందర్భంగా మండలం లోని గ్రామ పెద్దలతో మరియు పీస్ కమిటీ మెంబర్స్ తో సమావేశం నిర్వహించి పండుగ సందర్భం గా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, గొడవలు, అల్లర్లు జరగకుండా ప్రశాంతంగా మతసామరస్యంతో వినాయక చవితి పండుగ జరుపుకోవాలని పేర్కొన్నారు. వినాయక చవితి పండుగ సందర్భంగా ఎలాంటి సమస్య ఎదురైనా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఎవరైనా సమస్యలు సృష్టిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో మైలవరం టీడీపీ నేత శేఖర్ యాదవ్, రామచంద్రయపల్లె మాజీ సర్పంచ్ గోపాల్ యాదవ్ పాల్గొన్నారు.

ఆరు నెలల్లో టీబీ నివారణ

విశాలాంధ్ర - సుండుపల్లె : వైద్యుల సూచనలు సలహాలు పాటించి వైద్యం చేపించుకుంటే ఆరు నెలల్లో టీబీ వ్యాధి నయమవు తుందని డాక్టర్ శేఖర్ రెడ్డి తెలిపారు. మంగళవారం రాయవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశ దే సందర్భంగా టీబీ వ్యాధిపై అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. దగ్గు ఛాతిలో నొప్పి బరువు తగ్గడం వంటి కారణాలు టీబీ వ్యాధికి కారణాలు కావచ్చుని తెలియజేశారు. టిబి వ్యాధి ఉన్నట్లు నిర్ధారణ అయితే ఆరు నెలలు ఉచితంగా ప్రభుత్వం మందులు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ మందులు వాడడం వలన పూర్తిగా వ్యాధి నయమవుతుందన్నారు ఈ కార్యక్రమంలో చైల్డ్ ఫండ్ డిఆర్పి వలి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థినులను కన్నబిడ్డలా చూసుకోవాలి

మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-సంబేపల్లి : ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినిల ను కన్నబిడ్డల్లా చూసుకోవాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఉపాధ్యాయుల ను ఆదేశించారు.మంగళవారం సంబేపల్లి మండలం, దేవపట్ల గ్రామంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను మంత్రివర్యులు ఆకస్మిక తనిఖీ చేశారు ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడు తూ ఉపాధ్యాయులు విద్యార్థిని లకు గుణాత్మకమైన విద్యను బోధించి మెరుగైన ఫలితాలు సాధించేందుకు శ్రద్ధ తీసుకోవాలన్నారు విద్యార్థినులను మన కన్న బిడ్డల్లా చూసుకుని వారికి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చూసే బాధ్యత గురుకుల పాఠశాల యాజమాన్యంపై ఉందన్నారు. విద్యార్థినిల నుంచి ఎటువంటి సమస్యలు వచ్చినా సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు విద్యార్థినులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహార పదార్థాలను ఇవ్వాలన్నా రు. పాఠశాలలో ఎంతమంది విద్యార్థులు ఉన్నారని అడిగి తెలుసుకుంటూ కచ్చితంగా యూనిఫామ్ ధరించి పాఠశాలల కు హాజరయ్యేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అలాగే టాయిలెట్లు, బాత్రూంలు, చుట్టు పరిసర ప్రాంతాలు పారిశుధ్య లోపం లేకుండా పరిశు భ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పాఠశాలలోని విద్యార్థులందరూ కచ్చితంగా పాఠశాలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం పాఠశాలను గదుల ను పరిశీలిస్తూ విద్యార్థులతో మాట్లాడా రు. అలాగే వంటశాలను పరిశీలించి ఆహార పదార్థాల మెనూ పై వంట ఏజెన్సీ లతో వివరాలు తెలుసుకున్నారు. గురుకుల పాఠశాల లోని విద్యార్థినిలకు ఎటువంటి సమస్యలున్న భయపడకుం డా తమకు తెలియజేయాలని వారికి మంత్రి సూచించారు.

ఏపీయూడబ్ల్యూజే తాలూకా నూతన కార్యవర్గం ఎన్నిక

అధ్యక్షులుగా వెంకటరెడ్డి, కార్యదర్శిగా శివశంకర్

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేట పట్టణ కేంద్రంలో ఉన్నటువంటి తోట కన్వెన్షన్ లో మంగళవారం ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి పల్లేటి రామ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో రాజంపేట తాలూకా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా మలిశెట్టి సుబ్బ నరసిం హులు, గౌరవ సలహాదారులుగా కళాంజలి అప్పారావు, జవాజి మల్లికార్జున,అధ్యక్షులుగా ఇండ్లూరి చిన్న వెంకట రెడ్డి, ఉపాధ్యక్షులుగా తేజం రవిచంద్ర ప్రసాద్, చామంచి హరి, రాంబాబు రామాంజనేయులు, ప్రదీప్, లక్ష్మీనారా యణ, కార్యదర్శి శివ శంకర్, కార్య నిర్వాహక కార్యదర్శులు గా నాగేంద్ర ప్రసాద్, రవికుమార్, ఆదినారాయణ, రాజేంద్ర,శివ కుమార్ నాయుడు, కోశాధికారిగా పీ కార్తీక్, కార్యవర్గ సభ్యులుగా జే ఆంజనేయులు, ఆర్ మునికృష్ణ, డి రమణయ్య, ఏ శ్రీరాములు, పి.కాజా మొహిద్దీన్, టి చంద్రశేఖర్, కె రమణ, లక్ష్మీనారాయణ డి వెంకటేష్,ఎస్ రెడ్డి శేఖర్, ఈ శివయ్య, ఎం మధుసూదన్,సుబ్బరామయ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో జర్నలి స్టుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్, ఈశ్వరయ్య, గణేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శి మందా శివయ్య, కళ్యాణ్, ఓబులేసు, సునీల్, శ్రీహరి, దుర్గయ్య, మధు తదితరులు పాల్గొన్నారు.

ఉపకులాల కులగణాంకాల సేకరణతోనే ఎస్సీ వర్గీకరణ :ఎమ్మార్పీఎస్

విశాలాంధ్ర-పులివెందుల: మాదిగ ఉపకులాల కుల గణంకాల సేకరణ ద్వారానే ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దండు వీరయ్య మాదిగ డిమాండ్ చేశారు. పులివెం దులలోని మిట్ట మల్లేశ్వర స్వామి కళ్యాణ మండపంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రామయ్య గారి కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దండు వీరయ్యమాదిగ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని షెడ్యూల్ కులాల వర్గీకరణ అమలు జరుగుతుండగా మాలలు సుప్రీంకోర్టుకు వెళ్లడంతో 2000 నుండి 2004 నవంబర్ 5 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో అమలవుతున్న షెడ్యూల్ కులాల వర్గీకరణను అమలు చేసి అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు లేదని అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చి పార్లమెం టులో చట్టబద్ధత కల్పించాలని ప్రభుత్వాలకు సూచించిం దన్నారు. ఆ మేరకు 2007లో కేంద్ర ప్రభుత్వం జస్టిస్ ఉషా మెహర కమిషన్ను నియ మించింది 2008లో కమిషన్ నివేదికను కేంద్ర ప్రభుత్వా నికి సమర్పించడం జరిగింది అప్పటినుంచి మాదిగలు అవిశ్రాంత పోరాటం చేశారు అందుకు అనుగుణంగా దాదాపు 8 మంది మాదిగలు అమరులైనారన్నారు. ఇటీవల ఆగస్టు ఒకటో తారీఖున 2024 అత్యున్నత న్యాయ స్థానమైన సుప్రీంకోర్టు ఏడుగురు జడ్జీలతో కూడిన ధర్మా సనం వర్గీకరణ చేసుకునే అధి కారం ఆయా రాష్ట్ర ప్రభుత్వా లకు ఉందని సంచలనాత్మకమై న తీర్పును ప్రకటించినదని అయితే భవిష్యత్తులో వర్గీకరణకు అడ్డంకులు లేకుండా శాశ్వత పరిష్కార మార్గాన్ని ప్రభుత్వా లు చూడవలసిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు.రాష్ట్రాల విభజన జరగడంతో పాత వర్గీకరణ అమలు జరిగితే మాదిగ ఉప కులాలకు సామాజిక న్యాయం జరగదని నేటి జనాభా దామాస్ ప్రకారం తెలుగు రాష్ట్రాలలో కుల గణాం కాల సేకరణ తప్పనిసరి అవసరమని వాటి ఆధారంగానే వర్గీకరణ అమలు చేయాల్సి ఉందని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో డప్పు చర్మకారుల రాష్ట్ర కన్వీనర్ కరిలింగ గాండ్ల నాగభూషణం మాదిగ, కాంట్రాక్టు ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనర్ పెదపాటి శివరాం మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు సహదేవుడు మాదిగ, జిల్లా కార్యదర్శి సి పుల్లయ్య మాదిగ ప్రొద్దుటూరు మండల కన్వీనర్ సి బాల నరసింహులు మాదిగ ఎర్రగుంట మండల అధ్యక్షులు బూసాటి రామాంజనేయులు మాదిగ, ఉపాధ్యక్షు లు గురుసే రామయ్య మాదిగ, మాతయ్య మాదిగ, గంగులయ్య మాదిగ, నరసింహులు మాదిగ శ్రీరాములు మాదిగ, రవి మాదిగ, బాలు మాదిగ గంగులయ్య మాదిగ, లోమడ హరి మాదిగ, సత్యం మాదిగ, పాల్గొన్నారు.

అనుమతులు లేకుండా చేపల వేట

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : మండల కేంద్ర పరిధిలోని బ్రహ్మ సాగర్ రిజర్వాయర్ లో విచ్చలవిడిగా చేపల వేట లైసెన్స్ లేనివారే చేపల వేట కొనసాగుతు న్నాయని నెల్లూరు ప్రాంతాల నుండి లైసెన్స్ లేని వారు బ్రహ్మ సాగర్ లో చేపల వేటను కొనసాగుతున్నాడని సంబం ధించిన అధికారులు మాత్రం నిబంధనలను గాలికి వదిలేసి స్వార్థం చూస్తున్నారని చేపల వేట గతంలో కూడా నిబంధనలు పాటించక పోవడం చేపలు రేటు 150,170 రూపా యల వరకు అమ్మకాలు జరుపుతున్నారని గతంలో కూడా మత్స్యకార శాఖ జిల్లా అధికారి దృష్టికి మీడియా వారు తీసుకెళ్ల డం అధికారులు కూడా బ్రహ్మ సాగర్ లో పడే చేపను తక్కువ రేటుతో అమ్మకాలు జరపాలని వారికి సూచించిన వారు మాత్రం అధికారం మాటలు కూడా పట్టిం చుకోకపోవడం నిబంధనలను తుంగలో తొక్కేసి వారి ఇష్ట రాజ్యంగా చేపల వేట కొనసాగిస్తూ లైసెన్స్ లేని వారు కూడా చేపల వేటకుతున్నారని అధికారులు ఇప్పట కైనా బ్రహ్మ సాగర్ లో రిజర్వాయర్లు లైసెన్స్ కలిగిన వారు మాత్రమే అనుమతి కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

సీజనల్ వ్యాధుపై అప్రమత్తంగా ఉండండి

విశాలాంధ్ర–లక్కిరెడ్డిపల్లి: వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల ఆరోగ్య సిబ్బంది, ఆశావర్కర్లు అప్రమత్తంగా ఉండాలని కోనంపేట డాక్టర్ సిద్దయ్య, దేవళంపల్లి డాక్టర్ నజీయాబేగంలు పేర్కొన్నారు. ఆశా డే,నీతిఅభియోగ్ కార్యక్రమంలో భాగంగా, మంగళవారం స్థానిక ఎంపిడిఓ కార్యాల యంలో ఆశావర్కర్లు, వైద్యసిబ్బంది సమావే శం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ల మాట్లాడుతూ వర్షాకాలంలో గ్రామాల్లో మురికినీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని డాక్టర్లు సిబ్బందికి సూచించారు. సంపూర్ణ ఆరోగ్య అభియాన్ కింద గర్భవతులను 12 వారాలు లోపే పేర్లును ఆన్లైన్ రిజిస్టర్ చేయాలని సూచిం చారు. బీపీ, షుఘర్ వ్యాధి గ్రస్తులను 100 శాతం సర్వే చేయాలని, టీబి వ్యాధి గ్రస్తులను గుర్తించి వారిని కమ్యూనిటీ ఆసుపత్రికి, లేదా పాథమిక ఆరోగ్యకేంద్రా నికి పరీక్షలకు పంపించాలని సూచించారు. టీబి వ్యాధిని ప్రభుత్వ ఆసుపత్రిలలోనే చికిత్సలు నిర్వహించాలని ఆయన సూచిం చారు. ఈ కార్యక్రమంలో నీతి అయోగ్ స్పెషలాఫీసర్ వెంకట్రామి రెడ్డి, సిహెచ్ ఓలు రవీంద్ర, ఎంపిహెచ్ దేవదానం, శివకుమార్ చంద్రశేఖర్ సూపరవేజర్లు సురేంద్రరెడ్డి, మణి, సరళ, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

ఒంటిమిట్ట చెరువుకి జలకళ

రామయ్య చెంతకు గంగమ్మ పరవళ్ళు

నీటిని విడుదల చేసిన తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు

విశాలాంధ్ర -రాజంపేట: ఆంధ్ర భద్రాద్రి ఒంటిమిట్టలోని చెరువుకు జలకళ సంతరించుకుంది. శ్రీరామ ఎత్తిపోతల పథకంలో భాగంగా మంగళవారం నాడు ఒంటిమిట్ట చెరువుకి రాజంపేట తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు గారు గంగా హారతి ఇచ్చి నీటిని విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒంటిమిట్టలో వచ్చే భక్తులకు అన్ని విధాలా సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం పని చేస్తుందని, అలాగే ఒంటిమిట్ట చెరువులో నీటిని నింపి రామయ్య చెంత గంగమ్మను నిలిపే అవకాశాన్ని తనకు కల్పించిన జిల్లా అధికారులకు,రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబు కు, మంత్రివర్యులు నారా లోకేష్ కు ఆయన ప్రత్యేకం గా ధన్యవాదాలు తెలియజేశారు. ఈకార్యక్ర మంలో ఒంటిమిట్ట ఇరిగేషన్ ఏ.ఈ వాసుదేవ రెడ్డి,రాష్ట్ర కల్లుగీత కార్మిక మాజీ డైరెక్టర్ కొమర వెంకట నరస య్య, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వూరు సుబ్రహ్మణ్యం నాయుడు,యువ నాయకులు హరినాథ్ రెడ్డి,శివారెడ్డి, మోదుగుల నరసింహులు, చౌడయ్య, శరత్ రెడ్డి,ఈశ్వరయ్య,మైనారిటీ నాయకులు మౌలాలి, బాల మునయ్య,రోశయ్య, అయ్యవారయ్య తదితరులు పాల్గొన్నారు.

మామిడి నారాయణమ్మ మృతికి సంతాపం

విశాలాంధ్ర-అట్లూరు : అట్లూరు మండలం సోమశిల ముంపు గ్రామమైన రంగంపల్లి, చెన్నేపల్లి గ్రామానికి చెందిన బద్వేల్ ఐటిఐ కరస్పాండెంట్ మామిడి శ్రీనివాసులు రెడ్డి మాతృమూర్తి మామిడి నారాయణ మ్మ (73) వయస్సు సోమవారం స్వల్ప అనారోగ్యంతో కడప నగరం హెూలీ స్టిక్ ప్రైవేట్ వైద్యశాలలో గుండెపోటుతో మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు రెడ్డి అమెరికా నుండి చరవాణిలో నారాయణమ్మ మృతికి గల కారణాలు తెలుసుకొని సంతాపం తెలుపుతూ ఐటిఐ కరస్పాండెంట్ శ్రీనివాసులు రెడ్డిని పరామర్శించి ఓదార్పి ధైర్యం చెప్పారు. అంత్యక్రియల్లో పోతిరెడ్డి రెడ్డయ్య, భాగ్యమ్మ, మామిడి ఎల్లారెడ్డి, చెన్నారెడ్డి, సింగన. శ్రీనివాసులు రెడ్డి, బ్రహ్మానంద రెడ్డి, నర్సారెడ్డి భారీ ఎత్తున బంధువులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని అంగన్వాడీ సూపర్వైజర్ దాద్ బి పేర్కొన్నారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు స్త్రీ శిశు సంక్షేమ శాఖ సెప్టెంబర్ 1 నుంచి 7వ తారీకు వరకు పోషకాహార వారోత్సవాలు నిర్వహిస్తున్నారని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా లక్కిరెడ్డిపల్లె మండలం సిడిపిఓ పద్మావతి ఆదేశాల మేరకు పెట్రోల్ బంక్ పరిధిలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో పోషకాహార వారోత్సవా లను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోషకాహార ఇబ్బందులు కలగకుండా గర్భిణీలు, బాలింతలు సంతులిత ఆహారం తీసుకునే విధంగా ప్రత్యేక కార్యాచరణను ప్రభుత్వం అమలు చేస్తున్నది తెలిపారు. అంగన్వాడీ కేంద్రానికి వచ్చేవారికి గుడ్లు, పాలు, బాలామృతం, మధ్యాహ్నం భోజనం వంటివి అందజేస్తు న్నారన్నారు. బాలింతలు గర్భిణీ స్త్రీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ రేష్మ భాను, తల్లులు గర్భిణీ స్త్రీలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు తిథి భోజనం ఏర్పాటు

విశాలాంధ్ర -సుండుపల్లి: మండలం గుండ్లపల్లి గ్రామం జేసి కురవపల్లెకు చెందిన పోలూరు నాగార్జున,నాగమణిల కుమార్తె మహాలక్ష్మి పుట్టిన రోజు సందర్భముగా సండ్లపల్లితో పాటు సొంతంవారి పల్లె ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు విద్యా సామాగ్రి, స్వీట్లు,పలకలు పంచడం జరిగినది. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు భుక్యే భీమ్లానాయక్, ఆదినారాయణ, నాగముని నాయక్, రెడ్డెయ్య,గిరిపెసాద్ పాల్గొనడం జరిగినది.అనంతరం దాతలను పూలమాల శాలువాతో సన్మానించి చిన్నారికి బహుమని అందించడం జరిగినది.

భూసమస్యలకు పరిష్కారానికి..

(మొదటి పేజీ తరువాయి) ఉన్న జెడ్. హెచ్.డి.సి. భూముల వివరాలను సేకరించి ఇప్పటివరకు ఆయా భూముల అనుభవదారులు ఇప్పటివరకు ఏవైనా ప్రభుత్వ లబ్ది పొందివున్నారా అనే అంశాల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఆర్డీవోలను జిలా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీవోలు వెంకటపతి, శ్రీనివాసులు, చంద్రమోహన్, వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు, రైతు, కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంతో ఆరోగ్యకరమైన జీవనం

విశాలాంధ్ర-కడప వైవీయూ : పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యవంతంగా జీవించవచ్చని యోగి వేమన విశ్వ విద్యాలయం వైస్ చాన్సిలర్ ఆచార్యకే కృష్ణారెడ్డి అన్నారు. ఫుడ్ టెక్నాలజీ విభాగాధిపతి డాక్టర్ వి రామకృష్ణ ఆధ్వర్యంలో " జాతీయ పోషకాహార వారోత్సవాలను" ఉపకులపతి ఆచార్య కృష్ణారెడ్డి ,కులసచివులు ఆచార్య ఎస్ రఘునాధ్రెడ్డి లోని సైన్స్ బ్లాక్ సెమినార్ హాల్లో చేసి ప్రారంభిం చారు. ఈ సంద ర్భంగా వీసీ మాట్లాడు తూ తక్కువ ఖర్చుతోనే పోషక విలువలు లభించే ఆహార పదార్థాల ను వివరించారు. జంక్ ఫుడ్స్ కు దూరంగా ఉండాలని, సంప్రదాయ ఆహార పదార్థాలు తీసుకోవా లని సూచించారు. పోషకా హార లోపం వల్ల ఇప్పటికీ ప్రజలు మృత్యువాత పడు తుండడం బాధాకరమన్నారు. కుల సచివులు ఆచార్య ఎస్ రఘునాథ్ రెడ్డి మాట్లాడు తూ పోషకాలు లేని ఆహార పదార్థాలు తీసుకోవడం ద్వారా భవిష్యత్తులో మాత్రలు తినాల్సి వస్తుందన్నారు. ఈ వారోత్సవాల్లో విద్యార్థులు విశ్వవిద్యా లయ చుట్టుపక్కల గ్రామాలకు వెళ్లి ప్రజలను పోషకాహార పట్ల చైతన్యం చేయాలని సూచిం చాం ఎ. ముఖ్యం గా చిన్న పిల్లలు, గర్భిణీల కు అవగాహన కల్పిం చాలని కోరారు. పాత తరం వంటలు అం దులో లభించే పోషకాలు గురించి వివరించారు. ఫుడ్ టెక్నాలజీ విభాగాధిపతి, కార్యక్రమ కన్వీనర్ డాక్టర్ వి రామకృష్ణ మాట్లాడుతూ ఫుడ్ టెక్నాలజీ విభాగం అభివృద్ధి గురించి వివరించారు. ఈ ఏడాది వారోత్స వాల థీం" ఆహారపు అలవాట్లు ఆరోగ్యకర జీవన విధానం" గా నిర్ణయిం చారని తెలిపారు. వారోత్స వాలలో శాఖ నిర్వహించే కార్యక్రమాల గురించి వివరిం చారు. ఇంకా ఈ కార్యక్రమంలో సహ ఆచార్యులు డాక్టర్ కే రియాజ్ ఉన్నిసా, పి అరుణ, పాల్గొన్నారు.

పెద్దాసుపత్రిలో వైద్య పరీక్షల డొల్ల

విశాలాంధ్ర-కడప : కడప జిల్లాలో వైద్యసేవలకు తలమానికమైన ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి నిత్యం వేల సంఖ్యలో రోగులు వస్తుంటారు. అలాంటి ఆసుపత్రిలో డొల్ల తనం కనిపిస్తోంది నిన్నటి రోజున ఒక వ్యక్తి కి సంబంధించిన రిపోర్టులు విచిత్రంగా వచ్చాయి. క్రియాటిన్ రిపోర్ట్ సాధారణంగా 0.4 నుండి 1.5 విలువ ఉండాలి.ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఇచ్చిన రిపోర్టులో 3.8 గా ఇచ్చారు. అంటే ఇటువంటి రిపోర్ట్ వస్తే మనిషి కిడ్నీలు పనిచేయవు అని వైద్యులు చెప్తున్నారు. కాని సదరు వ్యక్తి రిపోర్ట్ నమ్మక బయటకు వెళ్లి చేపించగా క్రియాటిన్ రిపోర్ట్ 1.0 విలువ రావడంతో ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో రిపోర్ట్ ల పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం అవుతుంది. ఇలాంటివి ఎన్ని రిపోర్టులు ఎంతమందికి, ఎంత సంఖ్యలో ఇచ్చారో అర్థం కావడం లేదు. ఇలాంటి రిపో ర్టులతో ఎంతమంది ఆందోళన కు గురయ్యారో, ప్రాణ భయంతో తల్లడిల్లారో అర్థంకాడంలేదు. కోల్పోయారో ఇప్పటికైనా అధికారులు స్పందించి దీనిపైన చర్యలు తీసుకొనవలసినదిగా కోరుతున్నారు. ఎంతో నమ్మకంతో ఇక్కడికి వచ్చిన ప్రజలకు రిమ్స్ మీద నమ్మకం వచ్చేలా చూడాలని కోరారు.

ఒంటిమిట్ట చెరువుకు జలహారతి

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఒంటిమిట్ట చెరువుకు సోమశిల వెనుకజలాల నుంచి శ్రీరామ ఎత్తిపోతల పథకం ద్వారా మంగళవారం సాయంత్రం నీటిని వదిలారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాజంపేట పార్లమెంటు ఇన్చార్జి చమర్తి జగన్మోహన్ రాజు జల హారతి ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ సారథ్యంలో ఒంటిమిట్ట ప్రజల కష్టాలు తెలుసు కొని ఎత్తిపోతల పథకానికి మరమ్మత్తులు చేయించినట్లు తెలిపారు. ఈ ఎత్తిపోతల పథకానికి మరమ్మత్తుల కోసం జిల్లా కలెక్టర్పై ఒత్తిడి చేసి రూ.16లక్షలు నిధు లు కేటాయించినట్లు చేశామన్నారు. ఎత్తిపోతలపథకం ద్వారా నీరు తెప్పించడానికి జిల్లా కలెక్టర్ ఇరిగేషన్ అధికారులు ట్రాన్స్కో అధికారులు కృషి ఉందన్నారు. కల్లుగీత కార్మిక డైరెక్టర్ కొమర వెంకటనరసయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ ఉన్న సమయంలో ఒంటిమిట్ట చెరువుకు నీరు లేకపోయినా పట్టించు కున్న పాపాన పోలేదన్నారు. ఒంటిమిట్ట చెరువు నిండితే ఒంటిమిట్ట పరిసరాల్లో 5వేల ఎకరాల కు నీరు అందు తుందన్నారు. సాగు, తాగునీటికి ఇబ్బంది ఉండదన్నా రు. ఈ కార్యక్ర మంలో టీడీపీ నాయకులు బాలమునె య్య, శివకుమార్, సీపీఐ మండల కార్యదర్శి కట్టా యానాదయ్య, ఇరిగేషన్ డీఈలు వాసుదేవరెడ్డి, ఈఈ వెంకటరామయ్య, సీఈ మల్లికార్జునరెడ్డి పాల్గొన్నారు.

..భద్రత లేదు

(మొదటి పేజీ తరువాయి) ఆమె భర్తను కఠినమైన శిక్ష విధించాలని కదిరికి చెందిన వెంకటరమణ, పోర మామిళ్లకు చెందిన యశోదలు ఆవేదన వ్యక్తం చేవారు. ఏది ఏమైనా గురుకుల పాఠశాలలో ఉండే విద్యార్థినిలు తమ సొంత ఊర్లకు తరలి పోతున్నారు. అనంతరం ఎస్పీ ఆదేశాల మేరకు విచారణ అధికారి డిఎస్పి సుధాకర్ ఆధ్వర్యంలో లక్కిరెడ్డి పల్లి బలయోగి గురుకుల పాఠశాలలోని ఉపాధ్యాయులను, సిబ్బందిని విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా సిఐ వెంకట కొండారెడ్డి మాట్లాడుతూ పాఠశాల లోని సీసీ ఫుటేజ్ లను పరిశీలిస్తున్నామని అలాగే పాఠశాల సిబ్బందిని ఉపాధ్యాయులను విచారణ చేస్తున్నామన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి ఎస్ఐ రవీంద్ర బాబు ,గాలివీడు ఎస్సై రామకృష్ణ , రామాపురం ఎస్ఐ సుధాకర్ రెడ్డి లు గట్టి బందోబస్తు నిర్వహించారు.

ద్విచక్రవాహనాలు దగ్ధం

విశాలాంధ్ర :-కడప. స్థానిక పట్టణము కో-ఆపరేటివ్ కాలనీ దగ్గర ట్రాన్సార్మర్ నుంచి నిప్పు రవ్వలు పడి కింద ఉన్న ద్విచక్ర వాహనాలు అంటుకొని అగ్నిప్రమాదం సంభవించినది. సమాచారం అందుకున్న కడప జిల్లా సహాయ అగ్నిమాపక అధికారి బసిరెడ్డి మరియు సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని అగ్ని ప్రమాదాన్ని పూర్తిగా నివారించడమైనది. ఈ అగ్ని ప్రమాదం నందు మూడు ద్విచక్ర వాహనాలు పూర్తిగాను, మూడు ద్విచక్ర వాహనాలు పాక్షికంగా కాలి నష్టం జరిగినది జరిగినది. ఎవరికి ప్రాణాపాయంగాని సంభవించలేదు.

హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదం

విశాలాంధ్ర- సిద్ధవటం : మండల కేంద్ర మైన సిద్దవటం పోలీస్ స్టేషన్లో మంగళవారం స్థానిక మండల ఎస్సై చిరంజీవి మాట్లాడు తూ కడప-చెన్నై జాతీయ రహదారిపై ప్రయాణం చేసే ద్విచక్ర వాహనదారులు ఇద్దరు మాత్రమే వెళ్లాలని అతివేగం ప్రమాద కరమని వాహన దారులు ప్రతి ఒక్కరు కూడా హెల్మెట్ ధరించాలని అవగాహన లేకుండా ద్విచక్ర వాహనంలో ముగ్గురు వెళ్లకూడ దని అటువంటి వారిపై ఉపేక్షించేది లేదని చట్టమై న చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చ రించారు. ఆటో వాహనదారులు పరిమితి ప్రకారం వెళ్లాలని ఆటో కార్మికులు డ్రైవింగ్ చేసేటప్పుడు యూనిఫామ్ వాహన పత్రాలు కచ్చితంగా ఉండాలని ఆయన అన్నారు. హైవే రోడ్డుపై అతివేగం ప్రమాదకరమని మితిమీరి వాహనం నడపకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వాహనదారులకు తెలియజేశారు.

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు

- కురవంకలో అక్రమ నిర్మాణాలు వెంటనే తొలగించండి

- అధికారులకు ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆదేశం

విశాలాంధ్ర-మదనపల్లె : మదనపల్లి పట్టణ సరిహద్దుల్లో గల కురవంకలో చెత్త వేయడం వలన వర్షం పడిన సమయంలో నీరు వెళ్లే మార్గం లేక అ నీరు ఇండ్లలోకి చేరుతున్నాయని ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన సంబంధిత అధికారులతో కలసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్బంగా పారిశుద్యం అధ్వానంగా ఉండడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెంటనే ఆరోగ్యకరమైన వాతావరణం నెలకొల్పాలని పారిశుద్ధ్య సిబ్బందికి ఆదేశించారు.పారిశుద్ధ్య విభాగంలో బాధ్యతారహితంగా వ్యవహరించే మున్సిపాలిటీ, గ్రామపంచాయతీ సిబ్బంది వైఖరిని ఖండిస్తూ విధులు సక్రమంగా నిర్వహించని వారిపై సస్పెన్షన్ వేటు వేస్తామని హెచ్చరించారు.గతంలో సమస్య తమ దృష్టి వచ్చిందని,తిరిగి మూడవసారి సమస్య పునరావృతం కావడంపై ఆయన అసహనం వ్యక్తం చేశారు.టౌన్ ప్లానింగ్,ఇంజనీగింగ్, శానిటేషన్ అధికారులు సమన్వయం చేసుకొని ఎక్కడెక్కడ ఆక్రమణలు ఉన్నాయో వాటిని పూర్తిగా తొలగించాలని ఆదేశించారు.స్థానికంగా జరుగుతున్న అక్రమ నిర్మాణాలపైన చర్యలు తీసుకోవాలన్నారు.అవసరమైతే క్రిమినల్ కేసులు పెట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఖాజాబీ,మునిసిపల్,సచివాలయం సిబ్బంది,నాయకులు రంగస్వామి నాయుడు,బొమ్మిశెట్టి పురుషోత్తం,రాటకొండ శ్రీనివాసులు నాయుడు,మార్వారి నాగార్జున బాబు,రైస్ మిల్ శశి కుమార్,కంచర్ల మల్లికార్జున నాయుడు,జెసిబి వేణు,దుర్గా ప్రసాద్,అప్పినపల్లె భాస్కరాచారి,రెడ్డి రాయల్స్,మాజీ కౌన్సిలర్లు పులి మహాలక్ష్మి,రాధమ్మ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

కాండ్లమడుగు క్రాస్‌లో బైకును ఢీ కొట్టిన గుర్తు తెలియని వాహనం..

ప్రమాదంలో చేనేత కార్మికులకు తీవ్ర గాయాలు

ఒకరు అక్కడికక్కడే మృతి మరొకరి పరిస్థితి విషమం

విశాలాంధ్ర-మదనపల్లి :బి.కొత్తకోట మండలంలో మంగళవారం వేకువ జామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఇద్దరు చేనేత కార్మికులు తీవ్రంగా గాయపడగా, ఒకరు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. మరో నేతన్న పరిస్థితి విషమించడంతో జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఈ విషాదకర ఘటనకు సంబంధించి మృతుని కుటుంబ సభ్యులు బి కొత్తకోట పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. మదనపల్లి పట్టణం నీరు గట్టు వారి పల్లెలోనే రింగ్రోడ్డులో కాపురం ఉంటున్న చేనేత కార్మికులు నాగరాజు రెడ్డి(43) పక్కింటికి చెందిన అతని స్నేహితుడు కె సురేంద్ర (43) లు ఇద్దరు కలిసి సోమవారం రాత్రి బీ కొత్తకోట మండలం, తరిగోడు గ్రామంలో కొత్తగా బోరు వేస్తున్న నాగరాజు రెడ్డి అన్న వ్యవసాయ బోరు వద్దకు బైకులో వెళ్లారు. బోరులో నీళ్లు పడటం చూసి సంతోషం వ్యక్తం చేసి అక్కడి నుంచి తిరిగి మదనపల్లికి ఇద్దరు స్నేహితులు బైకులు వస్తుండగా, మార్గమధ్యంలోని బీ కొత్తకోట మండలం కోటాబూరు పంచాయతీ కాండ్లమడుగు క్రాస్ వద్ద నేతల ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని గుర్తు తెలియని వాహనం ఢీకొని వెళ్లిపోయింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సురేంద్ర అక్కడికక్కడే దుర్మరణం చెందగా మరో చేనేత కార్మికుడు నాగరాజు పరిస్థితి విషమించింది. సమాచారం అందుకున్న పోలీసులు జతగాత్రుని మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించి పోలీసులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. సురేంద్ర మరణ వార్త తెలుసుకున్న కుటుంబ సభ్యులు జిల్లా ఆస్పత్రికి చేరుకుని కన్నీరు మున్నీరుగా విలపించారు. ఇక మాకు దిక్కవరంటూ గుండెలు బాదుకుంటూ విలపించడం సూపర్ ల హృదయాలను తీవ్రంగా కలిసి వేసింది. వారిని ఓదార్చడం ఎవరి తరం కాలేదు. ఘటనపై బి కొత్తకోట సీఐ రాజారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మీ ఆశీస్సులు నాకు ఎల్లవేళలా ఉండాలి..హీరో రాజేష్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రజల ఆశీసులు ఎల్లవేళలా ఉండాలని చోరీ సినిమా హీరో రాజేష్ అన్నారు. సోమవారం ఈ సందర్బంగా కడప వైఎస్ఆర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన యూట్యూబ్ ప్రీమియర్ రిలీజ్ చోరీ సినిమా హీరో రాజేష్ మాట్లాడుతూ మూవీ తీయడానికి మాకు ఒక సంవత్సరం కాలం పట్టిందనీ, ప్రధానంగా డైరెక్టర్ ప్రొడ్యూసర్ నాకు చాలా సహాయం చేశారని రాబోయే కాలంలో ఇలాంటి మూవీస్ ఎన్నో చేస్తానని తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న యువకుల జనరేషన్ కు అనుగుణంగా మూవీస్ చేస్తానని అన్నారు. కడప అభిమానులు నా మీద చూపుతున్న ప్రేమానురాగానికి కృతజ్ఞతలు తెలియజేశారు. మీ ఆశీస్సులు మాకు ఎల్లవేళలా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ వేణుగోపాల్ హీరో ను అభినందించారు. అభిమానులు, మిత్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వైవియు ఇన్చార్జ్ విసి కె.కృష్ణారెడ్డిని తొలగించాలి

3 తేదీ నుంచి 15వరకూ ఆందోళనలు

విశాలాంధ్ర-కడప రూరల్ :ప్రొద్దుటూరు నగరంలోని పలు కళాశాలలో అవినీతి అక్రమాలకు అనైతిక అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వైవియూ ఇంచార్జ్ ఉపకులపతి కే కృష్ణారెడ్డిని తొలగించాలని ఈ నెల 3నుండీ 15 వరకూ జిల్లా వ్యాప్తంగా ఆందోళనలో భాగంగా ప్రొద్దుటూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, వైయస్సార్ ఇంజనీరింగ్ కళాశాలలో, విద్యార్థులకు వై వి యు లో కృష్ణారెడ్డి అరాచకాలపై మంగళవారం కరపత్రం విడుదల చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి గుజ్జుల వలరాజు, జిల్లా అధ్యక్షుడు కె శివశంకర్ మాట్లాడుతూ వై వి యు లో పనిచేస్తున్న ఆచార్యకే కృష్ణారెడ్డి విశ్వవిద్యాలయంలో లైంగిక వేధింపులకు పాల్పడ్డారని, తన దగ్గర పరిశోధన చేస్తున్న పరిశోధక విద్యార్థులను తన ఇంటి పని, వ్యక్తిగత పనులకు వాడుకోవడంతో పాటు ఫెలోషిప్‌లో కూడా తన కక్కుర్తిని ప్రదర్శించేవాడన్నారు. అంతేకాకుండా తన రాసలీలలు గుట్టు చప్పుడు కాకుండా కొనసాగించేవాడనన్నారు. తన కామ క్రీడలతో ఎంతోమంది నాశనమయ్యారని,కుటుంబాలు చిన్నభిన్నమయ్యా యన్నారు ప్రిన్సిపాల్ గా ఉన్నప్పుడు ఓ మహిళా ఉద్యోగిని పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం కాల్ రికార్డులు బయటికి రావడంతో ఆయన కామక్రీడలన్నీ బయటపడ్డాయన్నారు.ఆ సందర్భంలో ప్రిన్సిపాల్ గా తొలగించారని అయితే గత ప్రభుత్వ అండతో మళ్ళీ ప్రిన్సపాల్ పదవి నీ కట్టబెట్టారన్నారు. మచిలీపట్నంలో ఉన్న కృష్ణ విశ్వవిద్యాలయంలో రిజిస్టార్ గా ఉన్నప్పుడు యూనివర్సిటీ గెస్ట్ హౌస్ లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారని భవన నిర్మాణంలో ఇతర అభివృద్ధి కార్యకలాపాలలో విచ్చలవిడిగా అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని గెస్ట్ హౌస్‌లో ఉంటూ హెచ్ఆర్‌ఏ తీసుకున్నారన్న ఆరోపణలతో పాటు అవినీతి నిరోధక శాఖ ఏసీబీ విచారణ కూడా చేసిందన్నారు ఇదంతా గత ప్రభుత్వం పెద్ద నాయకులతో సంబంధాలు ఉండటం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి వేర విధేయుడుగా ఉండడంతో గత ప్రభుత్వం ఎటువంటి చర్యలు చేపట్టకుండా ఉందన్నారు అయితే రాష్ట్రవ్యాప్తంగా విశ్వవిద్యాలయ ఉప కుల పతులు రాజీనామా చేయడంతో సీనియారిటీ, ఎక్కువ మందికి పిహెచ్డిలు ఇచ్చారని పరిశోధనలు చేశారని దానితో ఇతనికి ఇన్చార్జి వి సి గా నియమించారన్నారు ఉన్నత ,రాజ్యాంగ పదవులకు విద్యార్హతే సరిపోదని వ్యక్తిత్వం కూడా ముఖ్యమన్నారు విశ్వవిద్యాలయాలలో ఇలాంటి అనైతిక అరాచకాలకు పాల్పడిన వారికి ఉన్నత పదవులు కట్టబెట్టడం వలన విద్యార్థినిలు విశ్వవిద్యాలయాలలో ఉన్నత చదువులకు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు ఇప్పటికే దేశంలో మహిళల పైన విద్యార్థినిలపైన అనేక అత్యాచారాలు హత్యలు వేధింపులు జరుగుతున్నాయని ఇలాంటి అనైతిక అరాచకవాదులు విశ్వవిద్యాలయాలలో ఉన్నత పదవులు ఉండడం వలన కలకత్తా మెడికల్ కళాశాలలో జరిగిన అత్యాచార సంఘటనలు జరుగుతున్నాయన్నారు తక్షణమే వైవియూ ఇన్చార్జ్ వి సి ఆచార్య కె కృష్ణారెడ్డిని తొలగించి రెగ్యులర్ విసిని నియమించే వరకు హయ్యర్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఇన్చార్జిగా ఉండాలని కోరారు .వై వి.యు విసిని తొలగించే వరకు పోరాటం ఆగదు అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

కమలాపురం చెరువుకు మైలవరం డ్యామ్ దక్షిణ కాలవ నుండి నీటిని విడుదల చేయాలి

విశాలాంధ్ర - కమలాపురం : కమలాపురం చెరువుకు మైలవరం డ్యామ్ దక్షిణ కాలవ నుండి నీటిని విడుదల చేయాలి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కడప జిల్లా సమితి ఆధ్వర్యంలో కమలాపురం చెరువు ను పరిశీలించారుచెరువుకు మైలవరం డ్యామ్ దక్షిణ కాలవ నుండి నీటిని విడుదల చేసి చెరువును నింపాలన్న డిమాండ్ చేశారు ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.వి సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్ లో వర్షాభావం నేపథ్యంలో పాపాగ్ని నది ప్రవహించక కట్టుకోమ్మ ద్వారా రావలసిన నీరు రాకపోవడంతో చెరువు పూర్తిగా ఎండిపోయినది కావున తాగునీరు సాగునీటి అవసరాల కోసం మైలవరం దక్షిణ కాలం నుండి నీరు విడుదల చేసి కమలాపురం చెరువు నింపాలని డిమాండ్ చేశారు శ్రీశైలం డాం పూర్తిగా రేపు సముద్రం పాలవుతున్న నీటిని గాలేరు నగిరి కాలువ ద్వారా గండికోట రిజర్వాయర్ లోకి నీరు వస్తున్నది అక్కడి నుంచి మైలవరం డ్యామ్ లోకి దాదాపు 5 టీఎంసీ ల నీటిని విడుదల చేశారు. మైలవరం నుండి దక్షిణ కాలువ ద్వారా కమలాపురం చెరువుకు నీరు వచ్చేందుకు అవకాశం ఉంది కాబట్టి విడుదల చేయాలని కోరారు. ఈ చెరువు కింద దాదాపు 3,000 ఎకరాలు ఆయకట్టు ఉందని కమలాపురం అక్కంపేట పాచి కలపాడు గోపాలపురం పుట్లంపల్లి తదితర గ్రామాలకు సాగునీటితో పాటు తాగునీరు కూడా అంది స్తుందని నాయకులు కోరారు కావున ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారు చర్యలు తీసుకుని తక్షణం నీటి విడుదలకు పూనుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎంవి సుబ్బారెడ్డి, కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు ఇల్లూరి కృష్ణారెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి నాగేశ్వరరావు , స్థానిక రైతు నాయకులు శివారెడ్డి సుబ్బరాయుడు పాల్గొన్నారు.

వర్షాకాలంలో విద్యుత్ స్థంభాలను, వైర్లను తాకరాదు

విశాలాంధ్ర - జమ్మలమడుగు : వర్షా కాలంలో విద్యుత్ ప్రమాదా లకు ప్రజలు నివారణ చర్యలు తీసుకోవాలని జమ్మలమడుగు విద్యుత్ శాఖ అర్బన్ ఏ.ఈ.ఈ డి.రాజబాబు పేర్కొన్నారు. మంగళవారం ఆయన విశాలాంధ్రతో మాట్లాడుతూ వర్షాకాలంలో విద్యుత్ స్తంభాలను, వైర్లను తాకరాదు అన్నారు. ఇళ్ల పైన ఆడుకునే పిల్లలు విద్యుత్ తీగల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. హీటర్ పెట్టేటప్పుడు స్విచ్ ఆఫ్ చేయకుండా నీటిని తాకరాదన్నారు. విద్యుత్ షాక్కు గురైన వ్యక్తిని నేరుగా ప్రజలు తాకరాదని తెలిపారు. విద్యుత్ తీగల దగ్గర లో బట్టలు ఆరవేయకూడదని చెప్పారు. పొడవైన ఇనుప పైపులు వైర్లకు దగ్గరగా తీసుకు వెళ్లేటప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఐ ఎస్ ఐ మార్క్ ఉన్న విద్యుత్ ఉపకరణాలు మాత్రమే ప్రజలు ఉపయోగించుకోవాలన్నారు. వాహనాలు లోడింగ్, అన్లోడింగ్ సమయాల్లో విద్యుత్ తీగలు పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. అలాగే రైతులు మోటార్ స్విచ్ తడిచేతులతో మరియు చెప్పులు లేకుండా ఆన్ మరియు ఆఫ్ చేయరాదని పేర్కొన్నారు. పొలాలలో తెగిపడ్డ వైర్లను ఎట్టి పరిస్థితులలో తాకరాదని తెలిపారు. పొలాల చుట్టూ వేసే కంచెకు విద్యుత్ కనెక్షన్ ఎట్టి పరిస్థితులలో ఇవ్వకూడదన్నారు. రైతులు పొలాల్లో ట్రాన్స్ఫార్మర్ ఫ్యూజ్లు సొంతంగా వేసుకోకూడదన్నారు. విద్యుత్ తీగల దగ్గర ఉన్న చెట్ల కొమ్మలను ప్రజలు కొటరాదన్నారు. గడ్డి రవాణా వాహనాలు నడిపేటప్పుడు విద్యుత్ తీగల పట్ల అప్రమత్తంగా ఉండాలని రైతులను కోరారు.

జంబాపురం. గొల్లపల్లెలోవరి పొలం పరిశీలన

విశాలాంధ్ర- కమలాపురం : మండలంలోని జంబాపురం. గొల పల్లె గ్రామ సమీపంలోని వరి పొలాలను కమలాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు ఏవి నరసింహారెడ్డి పర్యటించి వరి పొలాలను పరిశీలించారు. సహాయ వ్యవసాయ సంచాలకులు రైతులతో మాట్లాడుతూ వరిలో బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు వరి పొలంలో ఆశించి ఆకుల అంచులు వడలి ఆకులు ఎండిపోతాయని తెలిపారు. అంతేకాకుండా జింకు లోపలక్షణాలను గుర్తించి ఆకులకు ఇటుక రంగు మచ్చలు ఏర్పడి ఆకులను తుంచినా తగిలిన పెలుసుగా విరిగిపోతాయని జింకులోప లక్షణాలను తెలియజేశారు. బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు వచ్చిన వరి పొలాలలో నత్రజని ఎరువుల వాడకాన్ని తగ్గించాలి అని తెలి

పారు. రైతులు బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు నివారణకు గాను 20 కేజీల పొటాష్ ఎరువును ఎకరాకు సాయంత్రం వేళలో పంట పొలాలకు వేసుకోవాలని రైతులకు తెలిపారు. వరి పంట పొలాలను ఆరబెట్టాలని . వాతావరణం మార్పు తర్వాత ఎండ వచ్చిన మరల సాధారణ స్థాయికి వస్తుందని తెలియజేశారు. వరిలో జింకు లోపం నివారణకు గాను చిలేటెడ్ జింక్ సల్ఫేట్ 2 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి దస్తగిరి గ్రామ వ్యవసాయ సహాయకుడు మహేశ్వర్ రెడ్డి గ్రామ రైతులు పాల్గొన్నారు.

అవినీతి, మచ్చలేని నేత వరదరాజుల రెడ్డి :మాదాసు మురళీ

విశాలాంధ్ర–ప్రొద్దుటూరు: తన జీవిత చరిత్రలోనే అవినీతి, మచ్చలేని నాయకుడు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి అని జనసేన పార్టీ నాయకులు మాదాసు మురళీ పేర్కొన్నారు. జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్సిపల్ వైస్ చైర్మెన్ బంగారు రెడ్డి, ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డిపై నిత్యం మట్కా గుట్కా, ఇసుక దందా ఆయన అనుచరులు, బంధువులు చేస్తున్నారని లేని పోని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. మున్సిపల్ వైస్‌చైర్మెన్ బంగారు రెడ్డి తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు. ఎక్కడో ఎమ్మెల్యేకు సంబంధం లేకుండా జరిగే అసాంఘీక కార్యక్రమాలకు వైసీపీ నాయకులు ఆయన బాధ్యత చేస్తూ మాట్లాడితే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో అల్లం చంద్రశేఖర్, బాలభాస్కర్ రెడ్డి, కేశవ, హరీష్, మహబూబ్ బాషా, రఫిక్ తదితరులు పాల్గొన్నారు.

త్వరలో మున్సిపాలిటీగా పీలేరు అప్‌గ్రేడ్: నల్లారి

విశాలాంధ్ర–పీలేరు: నియో జకవర్గ పరిధిలో జరగనున్న గ్రామ సభల్లో ప్రజలు, రైతుల భూ సమస్యలు పరి ష్కరించు కోవడానికి గ్రామ సభలే కీలకమని, పీలేరు శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం పీలేరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కూటమి శ్రేణులతో సమావేశం అయ్యారు.ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్లుగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో జరిగిన భూ ఆక్రమణలు, ఖబ్జాలు జరగడంతో ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుకొంటున్న సమస్యలు నా దృష్టికి వచ్చాయని,భూమి ఒకరిపేరుతో,1%దీ% ఒకరిపేరుతో ఉన్నవారు, ఇండ్ల స్థలాలకు సంబందించిన సమస్యలు పరిష్కరించు కోవటానికి గ్రామ సభల్లో అర్జీలు ఇచ్చి సమస్య పరిష్కరించు కోవాలని కోరారు.రానున్న పంచాయతీనో,మున్సిపాలిటీనో ఎన్నికలు జరగ నున్నాయని,అందరూ సమిష్టిగా కృషి చేసి ఎన్నికల్లో గెలుపొంది మన గౌరవాన్ని కాపాడు కోవాలని శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టీడీపీ బిజెపి,జనసేన,శ్రేణులు నాయకులు, కార్యకర్తలు, మహిళలు,నల్లారి అభిమానులు పాల్గొన్నారు.

ఎస్ఆర్ఐటీలో ప్రాంగణ ఎంపికలు

విశాలాంధ్ర–ప్రొద్దుటూరు: స్థానిక సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం బెంగుళూరుకు చెందిన ప్రముఖ కంపెనీకీ లింక్ బిజినెస్ కన్సల్టెంట్ ప్రైవేట్ లిమిటెడ్ వారు బి.టెక్ ఫైనల్ ఇయర్ సివిల్, మెకానికల్ బ్రాంచ్‌ల వారికి డిజైన్ ఇంజనీర్ ఉద్యోగాల కొరకు నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో సతీష్, నర్మద, సుమంత్ రెడ్డి, చంద్రిక, శివాంజ నేయులు, సుచిత్ర, లహరి, శ్రావన్‌కుమార్ రెడ్డి మొత్తం 8మంది ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ పాండురంగన్ రవి వివరించారు. ఎంపికైన వారికి ఏడాదికి 3 నుంచి 4లక్షల వేతనము ఇవ్వబడుతుందని టిపిఓ సునీల్ తెలిపారు. ఈ సంధర్బంగా ఎంపికైన విధ్యార్దులకు కళాశాల చైర్మెన్ బసిరెడ్డి రాజేశ్వర రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీరకళ్యాణ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.వెంకటేశ్వర రెడ్డి, హెచ్‌ఓడీలు అభినందించారు.

ప్రభుత్వ విద్యాసంస్థలకు పక్క భవనాలు నిర్మించాలి

మహిళా జూనియర్ కళాశాలలో ఉర్దూ మీడియం ప్రవేశపెట్టాలి

ప్రభుత్వ డైట్ కళాశాల ఏర్పాటు చేయాలి

ఎమ్మెల్యేకు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టిఎల్ వెంకటేష్ విజ్ఞప్తి

విశాలాంధ్ర– పీలేరు: పీలేరు పట్టణంలో అద్దె భవనాలలో నడుస్తున్న ప్రభుత్వ విద్యాసంస్థల కు పక్క భవనములు నిర్మించాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టి ఎల్ వెంకటేష్ , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దుబ్బా శ్రీకాంత్ స్థానిక ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టి ఎల్ వెంకటేష్ మాట్లాడుతూ 2011, 12 సంవత్సరాలలో పీలేరు పట్టణంలో అప్పటి ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వ విద్యా సంస్థలైన బీసీ గురుకుల పాఠశాల, ఏపీ రెసిడెన్సిల్ బాలికల పాఠశాల, ప్రభుత్వ ఐటి కళాశాల, కె.వి పల్లి ఎస్టి గురుకుల బాలికల పాఠశాల , ప్రభుత్వ బీసీ బాలుర కళాశాల హాస్టల్ , తదితర వాటిని స్థాపించడం జరిగిందని ఆ రోజు నుంచి నేటి వరకు అద్దె భవనములలోనే నడుస్తున్నాయని విద్యార్థులకు సరైన సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని వారికి న్యాయం చేసే దిశగా తమరు ఆలోచించి వారికి పక్కా భవనాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నామన్నారు. అదే విధంగా పీలేరు పట్టణంలో ఉర్దూ పాఠశాలలు ఉన్నప్పటికీ ఇంటర్ , పై చదువులు చదవ డానికి కళాశాల లేవు అన్నారు. ఉన్న ప్రభుత్వ మహిళ జూనియర్ కళాశాల లో ఉర్దూ మీడి యం ఏర్పాటు చేసినట్లయితే విద్యార్థులు చాలా దూరప్రాం తాలకు వెళ్లి చదువుకోవాల్సిన పరిస్థితి,మధ్యలోనే చదువులు నిలిపేసే పరిస్థితి ఉండదన్నారు దాంతోపాటు డైట్ (టీటీసీ)కళాశాల ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలని వారు కోరారు.

ప్రభుత్వ నిబంధనల మేరకు ఇసుక రవాణా చేపట్టాలి

విశాలాంధ్ర–కొండాపురం: ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా కొనసాగిస్తున్న ఇసుక సరఫరాను ఎవరైనా పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తప్పవని జమ్మలమడుగు రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని పి.అనంతపురం, ఏటూరు ఇసుక రీచ్‌లను, స్టాక్ యార్డ్‌లను పరిశీలించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇసుక అవసరం మేరకే తీసుకువెళ్లాలని అలాంటి వారు కొండాపురం సచివాలయం, తాళ్ల ప్రొద్దుటూరు సచివాలయాల్లో మాత్రమే నమోదు చేసుకొని డబ్బులు చెల్లించి నిబంధనల మేరకే ఇసుక రవాణా జరగాలని, నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. వాహణాలు పదుల సంఖ్యలో రోడ్లపై నిలుపుదల చేయకుండా వారికి ఇచ్చిన సీరియల్ ప్రకారం స్టాక్ పాయింట్ దగ్గరకు వచ్చి ఇసుక తీసుకువెళ్లేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఉదయం 6గంటల నుంచి రాత్రి 10వరకు ఇసుక సరఫరా చేసుకోవచ్చని అందుకు తగ్గట్లుగా సిబ్బందిని కూడ ఏర్పాటుచేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మాధవకృష్ణారెడ్డి, డిప్యూటి తహసీల్దార్ రాజేశ్వరి, ఆర్ఐ ఆనందరావులు పాల్గొన్నారు.

విజయవాడ వరద బాధితులకు మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ ఆహారం పంపిణీ

విశాలాంధ్ర–ప్రొద్దుటూరు: విజయవాడలో నది ప్రవాహం వల్ల వేలాది మంది ప్రజలు ఆహారం, ఆశ్రయం మరియు నిత్యావసరుకులకు నోచుకోలేని స్థితిలో ఉన్నారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ విజయవాడ శాఖ తరపున ఆహార దాన కార్యక్రమాన్ని చేపట్టి, బాధితులకు అండగా నిలిచింది. ఈ సహాయ కార్యక్రమాన్ని ఫౌండేషన్ చైర్మెన్ మోరె లక్ష్మణ్‌రావు సమర్ధవంతంగా నడిపించారు. మనమంతా కలిసి సహకరిస్తే చాలా మార్పు తేవచ్చు అని విజయవాడ బ్రాంచ్ మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ ట్రెజరర్ మధు తేజ లంకలపల్లి అన్నారు. కౌశిక్ పోలిశెట్టి, హరికేశ్ కొసూరి, సూర్య పులి, యోగేష్ రాజు తదితర స్వచ్ఛంద సేవకులు ఆహారం, నిత్యావసరాలను పంపిణీ చేయడంలో కీలకపాత్ర వహించారు. విరళాలు ఇచ్చే వారు 95817 71115 నంబరుకు సంప్రదించాలన్నారు.

శాంతియుతంగా చవితి వేడుకలు జరుపుకోవాలి-ఎస్సై బాలకృష్ణ

విశాలాంధ్ర –పీలేరు: పీలేరు మండల వ్యాప్తంగా వినాయక చవితి ఉత్సవాలను సమన్వయంతో శాంతియుతంగా జరుపుకోవాలని పీలేరు అర్బన్ ఎస్సై బాలకృష్ణ నాయుడు పేర్కొన్నారు. చవితి నిర్వాహకుల సమావేశంలో ఎస్ఐ మాట్లాడుతూ ఈ ఎడాది వినాయక చవితి వేడుకల సందర్భంగా విగ్రహాలు 100కు పైగా దాటే అవకాశాలు ఉన్నాయని వీటి అన్నిటికి పోలీసుల అనుమతి తప్పనిసరి అని సూచిం చారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు భాస్కర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి,శ్రీధర్,మోహన్ రెడ్డి,రమణ, రాజా, కృపాల్,సుబ్రహ్మణ్యం, తిరుమల తదితరులు పాల్గొన్నారు.

రవి కుమార్ ను పరామర్శించిన పీలేరు ఎమ్మెల్యే

విశాలాంధ్ర– పీలేరు : పీలేరు కు చెందిన తెలుగుదేశంపార్టీ నాయకుడు ఆకులవారిపల్లి రవి కుమార్ ని తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి పై అడిగి తెలుకున్నారు. ఎమ్మెల్యే వెంట టీడీపీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పీఎన్‌డీటీ యాక్ట్ 1994పై అవగాహనా సమావేశం

విశాలాంధ్ర–ప్రొద్దుటూరు: సర్వోదయ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం నాడు పట్టణంలోని వైఎంఆర్ కాలనీ పట్టణ ఆరోగ్య కేంద్రం నందు పీఎన్ డీటీ యాక్ట్ 1994పై అవగాహణ సమావేశం ఏర్పాటుచేసినట్లు డాక్టర్ నల్లబల్లి హిమబిందు పేర్కొన్నారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ కూరురంటే కాదు భారం కుటుంబానికి దేవుడు ఇచ్చిన వరం అన్నారు. ఆడ అయినా మగ అయిన పిల్లలు ఇద్దరు ఒక్కటే అని, గర్భశ్రావం తల్లి ప్రాణానికి హానికరం అన్నారు. లింగవివక్షతో గర్భస్రనానికి పాల్పడకండి పీఎన్‌డీటీ 1994 చట్టానికి గురికాకండి అన్నారు. అనంతరం వైఎంఆర్ కాలనీ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐఆర్‌డిఎస్ ప్రెసిడెంట్ ఎంవీ సబ్బారెడ్డి, కార్యదర్శి చెన్నమ్మ, సభ్యులు రమణమ్మ, గంగభవాణి, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు పాల్గొన్నారు.

రైఫిల్ షూటింగ్‌లో బంగారు పతకం : క్రీడాకారుడిని అభినందించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర–ప్రొద్దుటూరు: రాష్ట్ర స్థాయి రైఫిల్ షూటింగ్‌లో బంగారు పధకాలను సాధించిన క్రీడాకారుడిని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి అభినందించారు. గత వారం హైదరాబాద్‌లో రైఫిల్ అసోసియేషన్ ఆంధ్రప్రదేష్ ఆధ్వర్యంలో జరిగిన రైఫిల్ షూటింగ్ రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొన్న 800మంది క్రీడాకారులతో పోటిపడిన ప్రొద్దుటూరు క్రీడాకారుడు యండి ఉబేద్ 100 మీటర్ల ఎయిర్ పిస్తోల్ పివిసైట్ యూత్ కేటగిరిలో 4బంగారు పతకాలు సాధించి మంగళవారం స్థానిక నెహ్రూ రోడ్డులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి వచ్చి ఎమ్మెల్యే వరదను కలువగా ఆ క్రీడాకారుడిని ఆయన అభినందించారు. విధ్యార్దులు చదువులోనే కాకుండా క్రీడలలో కూడ నైపుణ్యంతో ముందుకు వెళ్లాలని క్రీడలపై ఆసక్తి ఉన్న పిల్లలను వారి తల్లిదండ్రులు ప్రోత్సహించాలని తెలిపారు. ఎమ్మెల్యేతో పాటు మాజీ ఎమ్మెల్సీ బచ్చుల పుల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మెన్ ఆసం రఘురామిరెడ్డి, నాయకులు ఘంటసాల వెంకటేశ్వర్లు తదితరులు క్రీడాకారుడిని అభినందించారు.

ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించండి

విశాలాంధ్ర –పీలేరు : పీలేరు టౌన్ లో ప్రపంచ గర్వించదగ్గ మహానటుడు,మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహం ఏర్పాటుకూ తగిన స్థలం కేటాయించాలని తారక రామారావు విజ్ఞాన కళాక్షేత్రం, పీలేరు నియోజకవర్గ టీఎన్‌ఎస్‌ఎఫ్ అధ్యక్షులు ఎన్టీఆర్ నఫీస్ మంగళవారం పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషన్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పీలేరు మాజీ ఉప సర్పంచ్ మహమ్మద్ పీర్,ఫర్హాత్, ఇర్షాద్ తదితరులు పాల్గొన్నారు.

దళిత సమస్యలను పరిష్కరించండి :ఎంఆర్‌పిఎస్

విశాలాంధ్ర– పీలేరు:పీలేరులో దళితుల సమస్యలు పరిష్కరించాలని ఇటవల పీలేరు తాహాసిల్దారుగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన తాసిల్దార్ భీమేశ్వర్ రావును పీలేరు ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి పీలేరు నియోజకవర్గం ఇంచార్జ్ గండికోట వెంకటేష్, ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు. పీలేరు మండల పరిధిలో అన్ని గ్రామాల్లో దళిత భూ సమస్యలు ఇండ్ల సమస్యలు అధికంగా ఉన్నాయని గ్రామాల్లో స్మశాన వాటికలు లేక చాలా ఇబ్బంది పడుతున్నారని అరకొర మౌలిక వసతులతో ప్రజలు అనారోగ్యం అవుతున్నారని తాసిల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ సీనియర్ నాయకులు బండ్లవంక పివి రమణ, తంగేళ్ల రమణ, పీలేరు ఎం ఆర్ పి ఎస్ అధ్యక్షులు గంటపార చరణ్ కుమార్ పాల్గొన్నారు.

రేషన్‌ను సక్రమంగా పంపిణీ జరగాలి

సబ్ కలెక్టర్ మేఘస్వరూప్

విశాలాంధ్ర -మదనపల్లి : చౌక దుకాణా ల నిర్వాహకులు రేషన్ సరుకులను సక్రమంగా ప్రజలకు సక్రమంగా అందించాలని మదనపల్లె సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ ఆదేశించారు. మదనపల్లి పట్టణంలోని 36, 37 చౌక దుకాణాలను మంగళవారం సబ్‌కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. షాపులో అన్ని రకాల నిత్యావసర సరుకులు అందు బాటులో ఉంచి నిర్దేశిత వ్యవధిలోగా సరఫరా చేయాలని సూచిం చారు. డీలర్లు చౌక దుకాణాలలో మొక్కుబడిగా కాకుండా సమయ పాలన పాటిస్తూ అందుబాటులో ఉండాలని తెలిపా రు. 36, 37 చౌక దుకాణాలలో డీలర్లు అందు బాటులో ఉండటం చూసి సబ్ కలెక్టర్ హర్షం వ్యక్తం చేశా రు. నిత్య వసర సరుకుల తూకాల్లో తేడాలు రాకుండా చూడా లని గోడౌన్ డిటి రెడ్డప్పను ఆదేశించారు. తూకాల్లో తేడాలు వస్తే సిబ్బందిపై చర్యలు తప్పవని సబ్ కలెక్టర్ డిటిని హెచ్చరించారు.

ప్రజా హితమే ప్రభుత్వ ధ్యేయం: బిటెక్ రవి

విశాలాంధ్ర- పులివెందుల: ప్రజా హితమే ప్రభుత్వ ధ్యేయమని పులివెందుల అసెంబ్లీ టీడీపీ ఇన్‌చార్జి బిటెక్ రవి పునరుద్ఘాటించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో మంగళవారం ఆయన ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న వారికి నేనున్నానంటూ.... ప్రజాదర్బార్ ద్వారా ప్రజలకు భరోసా కల్పిస్తున్నామన్నారు. ప్రజాప్రతినిధిగా ప్రజల్ని కలవడం వారి సమస్యలు వినడం, పరిష్కరించడం ప్రథమ బాధ్యతగా భావిస్తున్నామన్నారు. ప్రజాప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రారంభించిన ప్రజాదర్బార్ కార్యక్రమానికి మంచి స్పందన లభిస్తుందన్నారు. సమస్యలతో "ప్రజాదర్బార్" కు తరలివచ్చే ప్రతి ఒక్కరికి అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. ప్రజల నుంచి వస్తున్న విన్నతులను స్వీకరించి ఆయా సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారు లకు ఆదేశించారు.

ప్రతి రైతు ఈకేవైసీ చేయించుకోవాలి

విశాలాంధ్ర-లింగాల: పంట నమోదైన ప్రతి ప్రతి రైతు ఈకేవైసీ (వేలిముద్ర) చేయించుకోవాలని వ్యవసాయాధికారి రమేష్ తెలిపారు. మంగళవారం బోనాల, కామసముద్రం పెద్దకుడాల రైతు సేవ కేంద్రం పరిధిలో జరుగుతున్న పంట నమోదుతో పాటు పంట నమోదు తీరును అయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 లో సాగు చేసిన ప్రతి పంటను కు సంబంధించి పంట నమోదు చేసుకోవాలని అలాగే పంట నామోదు అయిన ప్రతి రైతు కూడా సంబంధిత రైతు సేవ కేంద్రంలో ఈకేవైసీ (వేలిముద్ర) నమోదు చేసుకోవాలన్నారు. పంట సాగు చేస్తున్నా ప్రతి రైతు కూడా రైతు సేవ కేంద్ర సిబ్బందిని సంప్రదించి పంట నమోదుతోపాటు ఈకేవైసీ కూడా చేసుకోవాలని తెలిపారు.పంట నమోదు ఆధారంగానే రైతులకు పంటల భీమా, పంట నష్ట పరిహారం, వడ్డీ లేని పంట రుణాలు మొదలైన పథకాలకు అర్హులైవుతారని తెలియచేసారు. అలాగే పంట నమోదులో ఎలాంటి అవకతవకలు లేకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో జగదీష్,మౌనిక, హరిత, పాల్గొన్నారు.



జర్నలిస్టుల సంక్షేమమే ఏపీయూడబ్ల్యూజే లక్ష్యం

ప్రజాస్వామ్యంలో పాత్రికేయల పాత్ర కీలకం- రాజంపేట తాలూకా ప్రథమ మహాసభ విజయవంతం

ముఖ్య అతిథులుగా హాజరైన యూనియన్ నాయకులు, ప్రజా ప్రతినిధులు

విశాలాంధ్ర -రాజంపేట: ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమమే ఏపీయూడబ్ల్యూజే లక్ష్యమని రాష్ట్ర కార్యదర్శి పల్లేటి రామ సుబ్బా రెడ్డి, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు గౌని పల్లి శ్రీనివాసులు అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని తోట కన్వెన్షన్లో అట్ట హాసంగా రాజంపేట తాలూకా ప్రథమ మహాసభలను నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమరనాథ్ రెడ్డి, టిడిపి అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి, విజన్ స్వచ్ఛంద సంస్థ, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతుగుంట రమేష్ నాయుడు హాజర య్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో పాత్రికేయుల పాత్ర ఎంతో కీలకమని, దేశానికి స్వాతంత్రం రావడంలో జర్నలిస్టులు కీలకపాత్ర పోషించారని చెప్పారు. జర్నలిస్టులం దరూ ఐక్యమత్యంగా ఎలక్షన్ తర్వాత ఒక పోటీకి చేరి ఇలాంటి సభ నిర్వహించడం అభినందనీయ మన్నారు. జర్నలిజంలో తొమ్మిది అంశా లు ఉంటాయని వాటిని తూచా తప్పకుండా ప్రతి ఒక్క జర్నలిస్టు పాటించాలని చెప్పారు. జర్నలిస్టుల సంక్షేమానికి అన్ని విధాలుగా ముందు ఉంటామని పేర్కొన్నారు. అన్ని ప్రాంతాల్లో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేశారని రాజంపేటలో మాత్రం ఇళ్ల స్థలాలు పంపిణీ చేయలేదన్నారు. ప్రస్తుతం ఏర్పడిన కూటమి ప్రభుత్వం లో తప్ప కుండా జర్నలిస్టులం దరికీ ఇళ్ల స్థలాలు మం జూరు చేసేం దుకు తమ వంతు కృషి చేస్తామని చెప్పారు. జర్నలిస్టు లు అన్ని రకాల వార్తలు రాస్తు న్నా రు. కానీ పరి శోధ నాత్మక కథనా లు సక్రమంగా రావ డంలేదని చెప్పారు. పరిశోధనాత్మక కథనాలు రాసిన ప్పుడు అన్ని వర్గాల వారికి న్యాయం జరుగుతుందని జర్నలిస్టులకు కూడా విలువలు. ఉంటాయని తెలిపారు. ఉదాహరణగా తన స్నేహితుడు దేశస్థాయి లో యూరియా కుంభకోణాన్ని వెలికి తీశారని సభా మూలంగా తెలియ జేశారు. అన్నమయ్య , కడప జిల్లాల ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షులు శ్రీనివాసులు ,రామసుబ్బారెడ్డిలు మాట్లాడుతూ 65 సంవత్సరాల క్రితం అతి తక్కువ మంది సభ్యులతో ఏర్పాటైన ఏపీయూడబ్ల్యూజే కార్యవర్గం ఈరోజు దేశవ్యాప్తంగా మొదటి స్థానంలో ఉందని చెప్పారు. ప్రస్తుతం ఈ మండల స్థాయిలో కూడా ఏపీయూడబ్ల్యూజే కమిటీలు వేసి రాష్ట్ర మహాసభలు నిర్వహించడం జరుగు తుందని తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలో ఉన్నటు వంటి జర్నలిస్టులకు ఎటువంటి కష్టాలు వచ్చినా అండగా ఉంటామని తెలిపారు. గత ప్రభుత్వంలో అక్రిడేషన్లు లో చాలామందికి అన్యాయం జరిగిందని ఈసారి అలా జరగకుండా చూస్తామని హామీ ఇచ్చా రు. ఈ మహాసభలకు ఉపాధ్యాయులు వేణుగోపాల్, మాదాలసాలు వ్యాకరణ కర్తలుగా వ్యవహరించి అందరిని సభా వేదికపైకి ఆహ్వానించారు. శివ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో పలు పాఠశాలలకు చెందిన చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సాంస్కృతి కార్యక్రమాలు చక్కగా విద్యార్థులు నిర్వహించడంతో మేడా విజయ శేఖర్ రెడ్డి విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించి నగదు ప్రోత్సాహ బహుమతులు అందజేశారు. చివరగా ఎమ్మెల్యే పార్టీ మేడ విజయ శేఖర్ రెడ్డి మహాసభలకు హాజరైన గుర్తుగా వారితో విద్యార్థులు ఛాయాచిత్రాలు దిగారు.మధ్యాహ్నం జరిగిన మహాసభలకు ముఖ్యఅతిథిగా అన్నమయ్య జిల్లా టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు హాజరై తమ అమూల్యమైన సందేశాన్ని ఇచ్చారు. అనంతరం మహాసభలకు హాజరైన జర్నలిస్టులకు విందును ఏర్పాటు చేసి వారి కలిసి భోజనం చేశారు. చివరగా రాజంపేట తాలూకా కు సంబంధించి ఏపీయూ డబ్ల్యూజే నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మహాసభలకు హాజరైన వారందరినీ ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో శాలవారితో సహకరించి మెమెంటోళ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య కడప జిల్లాలోని ఏపీయూ డబ్ల్యూజే లో ఉన్నటువంటి ప్రింట్ ఎలక్ట్రాన్ మీడియా జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

ప్రధానమంత్రి హౌస్ సోలార్‌పై ఉచిత శిక్షణ

విశాలాంధ్ర-తొండూరు: తొండూరు గ్రామంలోని ప్రభుత్వ ఐటిఐ నందు ప్రధానమంత్రి సూర్య మస్ట్ బిజిలి యోజన ప్రోగ్రాం కింద సోలార్ రూఫ్ టాప్ టెక్నీషియన్ ట్రైనింగ్ అనే ప్రోగ్రాం కు సంబంధించి తొండూరు ఐటిఐ కాలేజీలో ఏడు రోజులు స్వల్ప కాలిక ఉచిత శిక్షణ ఇవ్వబడునని ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ వై వెంకట్ రెడ్డి తెలియజేశారు. శిక్షణ కోసం ఐటిఐ నందు ఎలక్ట్రీషియన్, ఎలక్ట్రానిక్స్ మెకానిక్ ట్రేనింగ్ లో ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ శిక్షణకు అర్హులని ప్రిన్సిపాల్ తెలియజేశారు. ఇతర వివరాల కోసం సెల్ నెంబర్. 9010070333. సంప్రదించ వలసిందిగా కళాశాల ప్రిన్సిపల్ వై వెంకట్ రెడ్డి తెలియజేశారు.

వరద బాధితులకు బాసట

విశాలాంధ్ర-మదనపల్లి : ఏపీ వరద బాధితులకు మదనపల్లి పట్టణంలోని శేఖర్ స్వీట్స్ యజమానులైన పెరుమాళ్ ముత్తుస్వామి, పెరుమాళ్ బాలసుబ్రహ్మణ్యం, పెరుమాళ్ మమత లు బాసటగా నిలిచారు. తమ సొంత వాహనంలో మొత్తం 2000 బ్రెడ్ (బన్ను)లు సరఫరా చేశారు. ఈ వాహనం మంగళవారం విజయవాడ చేరు కుని ప్రభుత్వం ద్వారా బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా పెరుమాల్ ముత్తుస్వామి మాట్లాడుతూ తుఫాన్ ప్రభావంతో కురిసిన అతిభారీ వర్షాలకు కోస్తాలోని పలు జిల్లాల్లో, అనేక గ్రామాలు జలమయమం కావడం బాధాకర మన్నారు. వరద బాధితులను ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ముమ్మర సహాయక చర్యలు చేపట్టిందన్నారు. వరదల్లో చిక్కుకున్న వారి ఆకలి తీర్చడానికి తమవంతు సాయంగా బన్నులను చేరవేశామన్నారు. వరద బాధితులకు అందరూ అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. అదేవిధంగా అలాగే మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో తంబళ్లపల్లె తెలుగుదేశం పార్టీ ఆరు మండలాల అధ్యక్షులు,ఇతర నాయకులు మంగళవారం రూ. 3లక్షల విలువ చేసే నిత్యావసరాలు,తినుబండారాలు పంపించి అండగా నిలిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్ సూచనలు మేరకు వరద బాధితులకు తమవంతు సహకారం అందిస్తున్నామన్నారు.

మండలాల అధ్యక్షులు జిట్టా వెంకటరమణ, పాలగిరి సిద్దా,ఆనంద్ రెడ్డి,నారాయణ స్వామి రెడ్డి, బి.కొత్తకోట టౌన్ అధ్యక్షుడు బంగారు వెంకటరమణ,మాజీ ఏఎంసి ఛైర్మన్ శ్రీనాథ్ రెడ్డి,నియోజక వర్గం పోల్ మేనేజ్మెంట్ కుడుం శ్రీనివాసులు,రాజంపేట పార్లమెంటు తెలుగు యువత ఉపాధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి,రాజంపేట పార్లమెంటు ఎస్టీ సెల్ అధ్యక్షుడు నటరాజ్ నాయక్,క్లస్టర్ వై.జి.రమణ,మాజీ జడ్పీటీసీ ఈశ్వరప్ప,క్లస్టర్ చెన్నక్రిష్ణ, బయ్యారెడ్డి తదితరులు నిత్యవసర సరుకులు పంపంచడానికి సహకారం అందించారు.వీరందరిని మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్ మరియు నియోజకవర్గంలో టిడిపి కార్యకర్తలు అభినందించారు.

ఇరువర్గాల మధ్య ఘర్షణ

విశాలాంధ్ర-తొండూరు: తొండూరు మండలం కృష్ణంగారిపల్లె గ్రామంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగింది. గ్రామంలోని సగిలి చంద్రశేఖర్‌రెడ్డి అలాగే పల్లేటి విజయభాస్కర్‌రెడ్డిల మధ్య స్థల తగాదా ఉంది. ఈ విషయమై ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. క్రమేణ గొడవకు దారితీసింది. ఇరువర్గాల వారు పరస్పరం రాళ్లు రువ్వుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ గొడవలో సుమారు ఇరువర్గాలకు సంబంధించి ఐదు మందికి గాయాలైనట్లు తెలిసింది. విషయం తెలుసుకున్న సీఐ వెంకటరమణ, ఎస్ఐ పెద్ద ఓబన్నలు కృష్ణంగారిపల్లెకు చేరుకుని పరిస్థితిపై ఆరా తీశారు. ఇరువురి మధ్య ఘర్షణ నివారించి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. గాయపడిన వారిని పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు ఉద్రిక్తతలు చోటు చేసుకోకుండా అన్ని చర్యలు చేపట్టినట్లు సీఐ, ఎస్ఐలు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.